



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 23 | మంగళవారం 17 జూన్ 2025 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# రెండు దశల్లో జనగణన

- మొదటి దశ 2026 అక్టోబర్ 1 నాటికి పూర్తి
- రెండో దశ 2027 మార్చి 1 నాటికి పూర్తి
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల



న్యూఢిల్లీ - సూర్యవాస్తవం, జూన్ 16 :

ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏళ్ల తరువాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను సోమవారం కేంద్ర హెూం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో ఈ ప్రక్రియ జరగనుంది. ఈ జనగణన మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన కానుంది. 2027 మార్చి 1 నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026 అక్టోబర్ 1 నాటికి, రెండో దశలో భాగంగా 2027 మార్చి 1 నుంచి దేశంలోని

- మిగతా 2లో..

# కుల గణన ప్రస్తావన ఏది ?

**- జనగణన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ విమర్శలు**



న్యూఢిల్లీ - సూర్యవాస్తవం, జూన్ 16 :

జనాభా లెక్కలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సోమవారం జారీ చేసిన నోటిఫికేషన్ పేలవంగా ఉందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. జనాభా లెక్కల్లో కుల గణణ చేర్చడంలో కేంద్రం మౌనంగా ఉందని విమర్శించింది. ఇది ప్రభుత్వం మరో యూ-టర్న్ కాదా? అని ప్రశ్నించింది. కుల గణను మాత్రమే కాకుండా కులాల వారీగా సామాజిక-ఆర్థిక పారామితులపై వివరణాత్మక డేటా తెలిసేలా తెలంగాణ మోడల్‌ను అనుస రించాలని సూచించింది. 2026-27లో జరుగనున్న

2లో

# మోడీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

**- 140కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవం : ప్రధాని మోడీ**



నికోసియా- సూర్యవాస్తవం, జూన్ 16 :

ప్రధాని నరేంద్ర మోడీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సైప్రస్ పర్యటనలో ఉన్న మోడీకి, అత్యున్నత పురస్కారం గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ సైప్రస్ అధ్యక్షుడు ప్రదానం చేసిన ఈ పురస్కారం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని అన్నారు. రెండు దేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైవ కుటుంబం భావనకు ప్రతీక అని తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. తనకు ఈ పురస్కారం అందించిన నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3 అనేది సైప్రస్ మొదటి అధ్యక్షుడు ఆర్చ్ బిషప్ మకారియోస్ 3 పేరు మీద అందించే పురస్కారం. తమ దేశానికి చేసిన ప్రతిభావంతమైన సేవకు గుర్తింపుగా దేశాధినేతలు, ముఖ్యమైన హెూదా కలిగిన వ్యక్తులకు దీనిని ప్రదానం చేస్తారు.

**కొత్త శిఖరాలకు రెండు దేశాల సంబంధాలు**

రెండు దేశాల మధ్య సంబంధాలు కొత్త శిఖరాలను చేరుకుంటాయని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. ”రాబోయే కాలంలో మన

- మిగతా 2లో..

# ప్రజా ఉద్యమంగా యోగా

- మోడీకి మాటిచ్చాను.. సక్సెస్ కావాలి
- అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం
- రాష్ట్రంలో లక్షచోట్ల 2 కోట్ల మందికి పైగా యోగా డేలో భాగస్వామ్యం



**విశాఖ - సూర్యవాస్తవం, జూన్ 16 :** యోగాను రాష్ట్రంలో ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నెల 21న విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు జరుగుతుండటం, ప్రధాని హాజరుకానుండటం నేపథ్యంలో ఆ ఏర్పాట్ల పరిశీలనకు సిఎం సోమవారం విశాఖకు విచ్చేశారు . ఆర్కె బీచ్ రోడ్డులోని కాళీమాత టెంపుల్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లును స్వయంగా పరిశీలించారు. ఎయు సహా విశాఖలో యోగా డే జరిగే ప్రధాన ప్రాంతాలన్నింటినీ సిఎం కలియదిరిగారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు. యోగా డే విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు. ప్రపంచ రికార్డు సాధించాలన్న దిశగా ప్రణాళిక ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'యోగాడేను సక్సెస్ చేస్తాం అని ప్రధాని నరేంద్ర మోడీకి మాటిచ్చాను. అందరు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రోజువారీ సమస్యలతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు వారి

- మిగతా 2లో..

## భీకర దాడులు..

# 224 మంది మృతి

- వీరిలో 90 మందికి పైగా సాధారణ పౌరులు
- 13న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ దాడులు ప్రారంభం



ఇరాన్ - సూర్యవాస్తవం, జూన్ 16 :

ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఇటీవల ప్రారంభించిన దాడుల వల్ల ఇప్పటివరకు కనీసం 224 మంది మరణించారని, వీరిలో 90 మందికి పైగా సాధారణ పౌరులున్నారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. ఈ దాడులతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. అంతర్జాతీయ సమాజం ఈ హింస పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సంయమనం పాటించాలని పిలుపునిచ్చింది.

'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఈనెల 13న ఇజ్రాయెల్ ఈ దాడులను ప్రారంభించింది. ఇరాన్‌లోని పన్నెండుకు పైగా ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, పౌర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని సమాచారం. ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్-సయీద్ ఇరవానీ భద్రతా మండలిలో ప్రసంగిస్తూ, మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. ఈ దాడుల వలన 224 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 329 మందికి పైగా గాయపడ్డారని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పలువురు ఇరాన్

- మిగతా 2లో..




# కొత్త రేషన్‌కార్డులకు 1.18 లక్షల దరఖాస్తులు

**- ఇప్పటిదాకా 13 వేల దరఖాస్తుల తిరస్కరణ**

2లో



# ఉపాధ్యాయ బదిలీలు పూర్తి

- 67,732 మందికి స్థాన చలనం
- 4,477 మందికి ఉద్యోగోన్నతులు

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# కుల గణన ప్రస్తావన ఏది ?

(మొదటిపేజీ తరువాయి)

జనాభా లెక్కలకు సంబంధించి గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ తరహాలోనే ఉందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. తాజా నోటిఫికేషన్ చూస్తే.. ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని, 2025 ఏప్రిల్ 30న జారీ చేసిన నోటిఫికేషన్‌ను పునరుద్ఘాటించిందన్నారు. ప్రతిపక్షాల డిమాండ్, ఒత్తిడి కారణంగా ప్రధానమంత్రి కుల గణన డిమాండ్‌కు తలొగ్గారని..కేంద్రమే కుల గణన చేస్తామని ప్రకటించిందని.. తాజా నోటిఫికేషన్‌లో కుల గణన గురించి ప్రస్తావించలేదన్నారు. కుల గణణ మాత్రమే కాకుండా.. కులాల వారీగా సామాజిక, ఆర్థిక పరిస్థితికి సంబంధించి వివరణాత్మక సమాచారం సేకరించాలన్నారు. తెలంగాణలో జరిగిన కుల గణనలో 56 ప్రశ్నలు అడిగారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకునే వ్యక్తికి 16వ జనాభా లెక్కల్లో 56 ప్రశ్నలు అడిగేంత అవగాహన.. ధైర్యం ఉందా? అనేది ప్రశ్న అన్నారు. కేంద్రం సోమవారం జారీ చేసిన నోటిఫికేషన్‌లో కొత్తగా ఏముందని ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్‌లో, భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో 2027 మార్చిలో జనాభా లెక్కలు జరుగుతాయని అందులో ఉందని.. జనాభా లెక్కల గురించి మాత్రమే ఉందని.. కులం గురించి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.

# ప్రజా ఉద్యమంగా యోగా

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా మంచి మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి యోగా ఒక మార్గమన్నారు. వేడుకలలో భాగంగా విశాఖలో ఒక ప్రాంతంలోనే మూడు లక్షల మంది యోగా చేయనున్నారని చెప్పారు. చుట్టుపక్కల ప్రాంతాలతో కలుపుకొని మొత్తం ఐదు లక్షల మంది భాగస్వాములవుతున్నారని అన్నారు. ప్రధాని దేశ వ్యాప్తంగా లక్ష ప్రాంతాల్లో యోగా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే లక్ష ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. వీటన్నింటిలో కలిపి సుమారు రెండు కోట్ల మంది పాల్గొంటున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్లా 17 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న 25 లక్షల మందికి సర్టిఫికెట్లు అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు రావలసిందిగా గిన్నిస్ రికార్డు వారికి ఇప్పటికే సమాచారం ఇచ్చామన్నారు. మొత్తం 326 కంపార్టుమెంట్‌లను ఏర్పాటు చేశామని, ఒక్కోదానిలో వెయ్యి మంది చొప్పున యోగా చేయనున్నారని, ప్రతిచోటా వలంటీర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల నుంచి 25 వేల మంది గిరిజన విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొన్నేందుకు విశాఖకు తీసుకురానున్నామన్నారు. ఇండియన్ నేవీ వారు 11 భారీ నౌకలలో యోగాసనాలు వేసి కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నట్టు తెలిపారు. బీచ్ రోడ్డులో యోగా వేడుకలకు ఏదన్నా వాతావరణ సమస్య ఏర్పడితే ప్రధాన వేదికను ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌కు మార్చేందుకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. సిఎం వెంట మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజ నేయ స్వామి, పార్థసారధి, అనిత, యోగాంధ్ర %-% 2025 నోడల్ అధికారి ఎమ్‌టి.కృష్ణబాబు, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేందిర ప్రసాద్ ఉన్నారు.

# మోడీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుకుంటుందని నాకు నమ్మకం ఉంది. రెండు దేశాల పురోగతిని బలోపేతం చేయడమే కాకుండా శాంతియుత, సురక్షితమైన ప్రపంచ వాతావర ణాన్ని నిర్మించడంలో కూడా దోహదపడతాం" అని మోడీ చెప్పారు.ఆ తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియా లో పోస్ట్ పెట్టారు "విశ్వసనీయ భారత్- సైప్రస్ స్నేహానికి, 1.4 బిలియన్ల భారతీయ ప్రజలకు ఈ అవార్డు అంకితం. ఈ గౌరవం రెండు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని, కలిసి పనిచేయడానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

నేడు జీ-7 సదస్సు..కెనడాకు మోడీ పయనం

రెండు రోజుల సైప్రస్ పర్యటనను ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం కెనడా బయలుదేరారు. మంగళవారం అల్బర్టాలోని కననాస్కిస్‌లో జరిగే 51వ జీ-7 సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. మెడిటెర్రానియన్ ప్రాంతంలోనూ, యూరోపియన్ యూనియన్‌లోనూ భారత్‌కు సైప్రస్ సన్నిహిత స్నేహితునిగా, ముఖ్య భాగస్వామిగా కొనసాగుతోంది. 'మోడీ చారిత్రక పర్యటన రెండు దేశాల మధ్య నెలకొన్న స్నేహ సంబంధాలను, విశ్వసనీ య భాగస్వామ్యాన్ని నొక్కి చెబుతోంది. ద్వైపాక్షిక భాగస్వామ్యపు వ్యూహాత్మక దిశ గురించి మోడీ మీడియాకు తెలియజేశారు. భారత్-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యం, మెడిటెర్రానియన్ ప్రాంతంలో పెరుగుతున్న భారత్ ప్రాధాన్యత దృష్ట్యా ఈ భాగస్వామం ప్రాధాన్యతను సంతరించుకుంది' అని ప్రధాని పర్యటన ముగింపు సందర్భంగా సైప్రస్ విదేశాంగ శాఖ కార్యదర్శి తన్మయ లాల్ చెప్పారు. భారత్, సైప్రస్ మధ్య సోమవారం పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఇవి దోహదపడతాయని అధికారులు తెలిపా రు. అంతకుముందు ప్రధాని మోడీకి సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలిడస్ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మాల్కోరియస్-3'ని అధ్యక్ష భవనంలో అందజేశారు. పురస్కారాన్ని అందుకోవడానికి అధ్యక్ష భవనానికి వచ్చిన మోడీకి నికోస్ ఘనస్వాగతం పలికారు.

# భీకర దాడులు.. 224 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)



ఉన్నత సైనిక అధికారులు కూడా మరణించారు. ఇరానియన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మహమ్మద్ బాఘేరి, ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)కు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు, ఐఆర్‌జీసీ వాయు రక్షణ, డ్రోన్ విభాగాల నాయకులు మృతి చెందిన వారిలో ఉన్నారని ఇరాన్ వర్గాలు తెలిపాయి. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ దళానికి చెందిన కీలక నాయకత్వం అంతా ఒక భూగర్భ కమాండ్ సెంటర్‌లో ఉండగా, దానిని లక్ష్యంగా చేసుకుని దాడి చేశామని, ఫలితంగా వారంతా మరణించారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకటించింది.

# రెండు దశల్లో జనగణన

(మొదటిపేజీ తరువాయి)

మిగిలిన రాష్ట్రాల్లో జన గణన పూర్తి కానుంది. ఈసారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హౌంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచార సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. 1948 నాటి జనగణన చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్లు వివరించింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.

**16 ఏళ్ల తరువాత..**

దేశంలో జనగణనను పదేళ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి.

అయితే, కరోనా కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. ఇప్పుడు 16 ఏళ్ల తరువాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత.

దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుంచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

**జనగణన అంటే ఏంటి?**

ఒక దేశం లేదా ఒక ప్రాంత ప్రజల ఆర్థిక, సామాజిక సమాచారాన్ని సేకరించడం, సంకలనం చేయడం, విశ్లేషించడం, ఆ తర్వాత దాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడాన్ని జనగణన అని అంటారు. జనగణనలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజల వయసు, లింగం, భాష, మతం, విద్య, వత్తి, ఎక్కడ నివసిస్తున్నారనే వివరాలు సేకరించనున్నారు. ఈ గణాంకాల ఆధారంగా ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలను రూపొందిస్తారు.

# కొత్త రేషన్‌కార్డులకు 1.18 లక్షల దరఖాస్తులు

## - ఇప్పటిదాకా 13 వేల దరఖాస్తుల తిరస్కరణ

**అమరావతి సూర్యవాస్తవం, జూన్ 16 :** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం 1,18,479 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో సోమవారం నాటికి రాష్ట్ర ప్రభుత్వం 51,075 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. వీరికి త్వరలోనే కార్డులు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

అదే సమయంలో వివిధ కారణాలతో 12,955 దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. ఇకెవైసితో లింకు చేసి, ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ ప్రక్రియ అధికారికంగా గత నెలలోనే ప్రారంభమైంది. కొత్త రేషన్‌కార్డులతో పాటు, పాత కార్డుల్లో పేర్లలో తప్పులు, కార్డు విభజన చేయడం, ఆధార్‌లో తప్పుల సవరణ, రేషన్ కార్డులో అదనంగా పేర్లు చేర్చడం, అడ్రస్ మార్పు, కొత్త రేషన్ కార్డులకు దరకాస్తులు, రేషన్ కార్డుల సరెండర్ ఇలా వివిధ అవసరాల కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు కోరిన విషయం తెలిసిందే. వీటన్నింటికి కలిపి 11,65,073 దరకాస్తులు ప్రభుత్వానికి అందినట్లు ఎపి సేవా సర్వీసెస్ డ్యాష్‌బోర్డులో పేర్కొన్నారు. రేషన్ కార్డును విభజించాలంటూ 1,04,562 దరకాస్తులు, రేషన్‌కార్డుల్లో అదనంగా పేర్లు చేర్చాలంటూ 8,58,089 దరకాస్తులు ప్రభుత్వానికి అందాయి.

**చౌక ధరల దుకాణాల ద్వారా 89.64 శాతం రేషన్ పంపిణీ**

టిడిపి కూటమి ప్రభుత్వం ఎండియూ వాహనాలకు స్వస్తి చెప్పి జూన్ 1నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. జూన్ 1నుంచి 15వ తేదీ వరకు చౌక ధరల దుకాణాల ద్వారా 1,31,07,501 రేషన్ కార్డుదారులకు (89.64శాతం) రేషన్‌ను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. వికలాంగులు, 65 ఏళ్లు దాటిన వృద్ధులకు వారి ఇళ్లవద్దకే రేషన్ సరుకులను డీలర్ల ద్వారా చేరుస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ పని అన్ని చోట్ల సక్రమంగా జరగలేదని సమాచారం.

**'స్మార్ట్ కార్డులు' మరింత జాప్యం**

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు దారులకు నూతనంగా ఎటిఎం కార్డు తరహాలో "స్మార్ట్ రేషన్ కార్డులు" ఈనెల 8న పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆలస్యం కావచ్చని సమాచారం. ఎలాగూ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన జరుగుతుండటంతో ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత పాత, కొత్త కార్డుదారులకు కలిపి ఒకేసారి స్మార్ట్ కార్డులు పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఉపాధ్యాయ బదిలీలు పూర్తి

## - 67,732 మందికి స్థాన చలనం
## - 4,477 మందికి ఉద్యోగోన్నతులు

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 16 :** ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బదిలీలు పూర్త య్యాయి. మే 21 నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ ముగిసిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం), స్కూల్ అసిస్టెంట్లు (ఎస్‌ఎ), భాషా పండితులు (ఎల్‌పి), వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటి), సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జిటి)కు బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా 67,732 మంది ఉపాధ్యా యులు బదిలీ కాగా, 4,477 మంది ఉద్యోగోన్నతులు పొందినట్లు వెల్లడించారు. ముగిసిన బదిలీలు, ఉద్యోగోన్నతులపై ఏవైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లా, జోనల్ స్థాయి 'సమస్యల పరిష్కార కమిటీ'ని ఉపాధ్యా యులు సంప్రదించవచ్చునని తెలిపారు. తగిన ఆధా రాలతో అభ్యంతరాలను కమిటీకి సమర్పించాలని సూచించారు. వీటిని కమిటీలు క్షుణ్ణంగా పరిశీలించి తగిన పరిష్కారాలను అందిస్తాయని వెల్లడించారు.

# కుప్పడం పట్టుకు జాతీయ అవార్డు



**గుంటూరు - సూర్యవాస్తవం, జూన్ 16 :** బాపట్ల జిల్లాలోని చీరాలకు ప్రత్యేకమైన. "కుప్పడం పట్టు చీరల'కు జాతీయ అవార్డు లభిం చింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిఅందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆనందం వ్యక్తం చేశారు.

# 20న విశాఖకు మోడీ..



**విశాఖపట్టణం - సూర్యవాస్తవం, జూన్ 16 :** మోదీ విశాఖకు రానున్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ఆ రోజు విశాఖలోనే బస చేస్తారు. మరునాడు ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి తిరుగు పయనమవుతారుప్రధానమంత్రి మోదీ విశాఖలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా? జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఇందుకోసం జూన్ 20వ తేదీన విశాఖకు చేరుకోనున్నారు.జూన్ 20వ తేదీన భువనేశ్వర్ నుంచి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోదీ? ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో బస చేయనున్నారు. మరునాడు ఉదయం 6.30 నుంచి 7.45 వరకు విశాఖలోని ఆర్కే బీచ్ లో జరిగే యోగా డేలో పాల్గొననున్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగమవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోదీ తిరిగి ఢిల్లీకి వెళ్తారు.జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు పాల్గొంటారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భం గా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించ డానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# సంపాదకీయం

## ఇరాన్, ఇజ్రాయిల్ వార్.....

### ఏం జరుగుతోంది



ఇరాన్‌పై దాడులకు ఆ దేశ అణు కార్యక్రమాలే కారణమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్పారు. అవి తమ దేశ మనుగడకు ముప్పు అని తెలిపారు. కానీ దీని వెనుక ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడమనే విస్తృత లక్ష్యం కూడా ఉన్నట్టుంది. ఈ దాడుల వల్ల ఉత్పన్నమయ్యే వరుస పరిణామాలు ప్రజలలో అశాంతిని రేకెత్తించి ఇరాన్ పాలకుల పతనానికి దారితీస్తాయని ఆయన ఆశిస్తున్నారు. ఇరాన్ ప్రజలు కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది, మీ గర్వించదగ్గ చరిత్రను తలుచుకొని, ఈ క్రూరమైన, కఠినమైన ప్రభుత్వం నుంచి స్వేచ్ఛ కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఇరాన్ ఆర్థిక దుస్థితి, భావప్రకటన స్వేచ్ఛ కొరవడటం, మహిళలు, మైనారిటీ వర్గాల హక్కులను పరిమితం చేయడంపై చాలామంది ఇరాన్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఇజ్రాయెల్ దాడి ఇరాన్ నాయకత్వానికి నిజమైన ముప్పుగా పరిణమిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్, ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు మరణించారు. అయితే, ఇజ్రాయెల్ దాడులు ఇంకా ముగియలేదు. ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు, లక్ష్యాలపై దాడి చేసినట్లు రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఇరుదేశాలు దాడులకు దిగడంతో , పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు "మరికొన్ని దాడులు చేస్తాం" అని హెచ్చరించారు. ఇరాన్‌లోని కొందరు నాయకులను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవచ్చు. ఈ దాడులు ఇరాన్ ప్రభుత్వాన్ని కదిలించి, ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని ఇజ్రాయెల్ ఆశిస్తూ ఉండవచ్చు. నెతన్యాహు కోరుకుంటున్నది ఇదే. కానీ ఇదొక జూదం – చాలా పెద్దది. ఎందుకంటే, అటువంటిది జరుగుతుందని స్పష్టమైన సంకేతం లేదు. నిరసనలు ప్రారంభమైనప్పటికీ, ఇదంతా ఎక్కడికి వెళుతుందో తెలియదు. ఇరాన్‌లో సైన్యాన్ని, ఆర్థిక వ్యవస్థను నియంత్రించే వారి చేతుల్లోనే నిజమైన అధికారం ఉంది. ఇందులో ఎక్కువగా ఐఆర్‌జీసీకి చెందిన వారు, ఇతర ఎన్నిక కాని గ్రూపుల వారున్నారు. వారు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే, అది ఇప్పటికే వారి చేతుల్లో ఉంది. వారు మరింత దూకుడుగా స్పందించవచ్చు. ప్రస్తుత సంక్షోభానికి మరొక ఫలితం ఏమిటంటే, ఇరాన్ ప్రభుత్వం కూలిపోయి, దేశాన్ని గందరగోళంలో పడేయవచ్చు. ఇరాన్‌లో దాదాపు 9 కోట్ల జనాభా ఉంది, కాబట్టి ఇక్కడి విషయాలు మిడిల్ ఈస్ట్ అంతటా ప్రభావాన్ని చూపవచ్చు. ఇరాన్‌లో తిరుగుబాటు వచ్చి, కొత్త, స్నేహపూర్వక ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇజ్రాయెల్ ఆశిస్తున్నట్లు కనిపిస్తోంది. కానీ పెద్ద ప్రశ్న ఏమిటంటే – ఎవరు అధికారం చేపడతారు?. ఇటీవలి సంవత్సరాలలో ఇరాన్ ప్రతిపక్షాలు విడిపోయాయి. 2022లో "స్త్రీ జీవితం, స్వేచ్ఛ" పేరుతో సాగిన ఉద్యమంలోని నిరసనలు ఇరాన్‌ను కుదిపేశాయి. దీంతో ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యతిరేక గ్రూపులను, వ్యతిరేక గళాలను ఏకం చేయడానికి కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించారు. అయితే, వారి ప్రయత్నాలు ముందుకు సాగలేదు.

ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించాలి? ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏ విధమైన వ్యవస్థ ద్వారా భర్తీ చేయాలి? అనే దానిపై వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు. ఇరాన్ మాజీ క్రౌన్ ప్రిన్స్ రెజా పహ్లవి ఇందుకు ఒక ఉదాహరణ. 1979 ఇస్లామిక్ విప్లవం సమయంలో ఆయన తండ్రి షాను అధికారం నుంచి తొలగించారు. రెజా పహ్లవి ప్రస్తుతం ఇరాన్ బయట నివసిస్తున్నారు. ఇతర దేశాల మద్దతు కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెజా ఇజ్రాయెల్‌ను కూడా సందర్శించారు .కొంతమంది ఇరానియన్లు రెజాకు మద్దతు ఇస్తున్నప్పటికీ, అది ఇరాన్ ప్రభుత్వంలో త్వరగా మార్పు తీసుకురావడానికి తగినంత బలంగా ఉందో లేదో స్పష్టంగా లేదు. ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు. బహిష్కరణకు గురై, ప్రవాసంలో ఉంటున్న ముజాహిదీన్–ఇ ఖల్క్ (ఎంఈకే) అనే ఒక ప్రతిపక్ష గ్రూపు కూడా ఉంది. వారు ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వాన్ని దించాలని కోరుకుంటున్నారు కానీ, రాచరిక పాలనను వ్యతిరేకిస్తున్నారు. ఎంఈకే ఒక వామపక్ష ముస్లిం గ్రూపుగా ప్రారంభమైంది, ఇరాన్ మాజీ రాజు (షా)ను తీవ్రంగా వ్యతిరేకించింది. 1979 విప్లవం తర్వాత ఈ గ్రూపు ఇరాక్‌కు వెళ్లింది, 1980లలో జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధంలో సద్దాం హుస్సేన్ పక్షాన నిలిచింది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఇరానియన్లు ఎంఈకే గ్రూపును వ్యతిరేకించారు. ఎంఈకే ఇప్పటికీ చురుకుగా ఉంది. అమెరికాలో ముఖ్యంగా డోనల్డ్ ట్రంప్‌కు దగ్గరగా ఉన్న కొందరితో స్నేహం ఉంది. ట్రంప్ మొదటి పదవీకాలంలో మైక్ పాంపియో, జాన్ బోల్టన్, రూడీ గియులియాని వంటి సీనియర్ యూఎస్ అధికారులు ఎంఈకే కార్యక్రమాలలో ప్రసంగించారు. అయితే, ఈ గ్రూపుకు ఇప్పుడు వైట్‌హౌస్‌లో తక్కువ ప్రభావం ఉన్నట్లు కనిపిస్తోంది.

కొన్నిపార్టీలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటుండగా, మరికొన్ని పార్లమెంటరీ రాచరికానికి మద్దతు ఇస్తున్నాయి. ఇక, జూన్ 13 దాడులపై ఇప్పుడే ఓ అంచనాకు రాలేం. గత సంవత్సరం కూడా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పోరాటం జరిగింది. దాన్ని ప్రభుత్వాన్ని దించడానికి ఒక అవకాశంగా ఇరానియన్లు భావించినట్లు బలమైన సంకేతాలు కనిపించలేదు. ఇజ్రాయెల్‌లోని అనేక లక్ష్యాలను ఇరాన్ ఛేదించినప్పటికీ, దానికి అంత మంచి అవకాశాలు ఉన్నట్లు అనిపించడం లేదు. అమెరికాతో మళ్లీ చర్చలు ప్రారంభించి, ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించడం ఇరాన్‌కు సురక్షితమైన మార్గం అని కొంతమంది భావిస్తున్నారు. కానీ, ఇరాన్ నాయకులకు ఇది ఇబ్బందికరం. ఎందుకంటే, ట్రంప్ డిమాండ్ మేరకు చర్చలకు వస్తే, వారు ఓటమిని అంగీకరించినట్లేనని అనుకుంటారు. ఇరాన్‌కు ఉన్న మరో ప్రత్యామ్నాయం ఏమిటంటే, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా దానిపై దాడి చేస్తూ ఉండటం. ప్రస్తుతం వారు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నది ఇదే అనిపిస్తోంది. ప్రతీకారం తీర్చుకుంటామని తమ మద్దతుదారులకు ఇరాన్ నాయకులు హామీ ఇచ్చారు. అలాగే కొనసాగిస్తే, ఇజ్రాయెల్ ప్రతిస్పందన దాడులకు దిగవచ్చు. ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ గతంలో కూడా బెదిరించింది. కానీ, అదంత సులభం కాదు, అలా చేస్తే అమెరికాను నేరుగా ఈ వివాదంలోకి లాగినట్లవుతుంది, ఈ పరిణామం తలెత్తకుండా ఇరాన్ నిజంగా నివారించాలనుకుంటోంది. ఈ ప్రత్యామ్నాలు ఏవీ సులభం కాదు, ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడం కష్టం. పరిస్థితులు ఇప్పటికీ అనిశ్చితంగానే ఉన్నాయి. స్పష్టంగా కనిపించే వరకు పూర్తి ప్రభావం తెలియదు.

# భారతీయ ధీర వనిత ఝన్సీ లక్ష్మీబాయి

## - వీరోచిత పోరాటంలో వీరమరణం పొందిన రోజు



బ్రిటీష్ పరిపాలనాకాలంలో వారి ఆకృత్యాలను అణిచివేసి, దేశాన్ని స్వాతంత్ర్యం దిశగా తీసుకెళ్లిన స్వాతంత్ర్య సమరయోధులతోపాటు వీరవనితలు ఎందరో వున్నారు. ఓవైపు విదేశీ పాలకులతో పోరాడుతూనే.. మరోవైపు ప్రజారంజకంగా పాలించిన మహారాణులు మన దేశంలో జన్మించారు. అలాంటి వారిలో ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి ఒకరు. దేశ చరిత్రలోనే తొలిసారిగా మహిళా సైన్యాన్ని తయారుచేసిన ఘటన ఆమెది. ఈమె జీవించింది కేవలం 23 సంవత్సరాలే అయినప్పటికీ.. ఆమె అందించిన స్ఫూర్తి నేటికీ యువతలో ఉత్తేజాన్ని నింపుతోంది.

ఝాన్సీ లక్ష్మీబాయి' అసలు పేర మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరము నవంబరు నెల19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమి నాడు జన్మించింది. డీ.బీ పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణీ నవంబర్ 19, 1835 వసంవత్సరంలో జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు. కానీ దీనికి వేరే చారిత్రక ఆధారాలు లేకపోవడం వలన 1828 అన్ని చోట్లా ఆమోదింపబడుతున్నది. దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినపుడు ఆమె తరుపు గుమస్తా ఆయనకు రాణీ 26 ఏళ్ళ స్త్రీ అని చెప్పడం జరిగింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే మరియు భాగీరథీబాయి లు. వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. ఆమె తల్లి చాలా తెలివైనది మరియు ఆధ్యాత్మిక దోరణి మెండుగా కలది.

ఈమె పేరు మణికర్ణిక కాగా ఆమె ను ముద్దుగా మను అని పిలుచుకునేవారు. ఆమె తల్లి రాణి నాలుగేళ్ళ ప్రాయంలో ఉండగానే కన్ను మూసింది. దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది.

బాల్యంలోనే గుర్రపు స్వారీ, కత్తిసాముల్లో ఆరితేరింది. ఈమెకు 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. ఆ పెళ్ళి తర్వాత ఈమె జీవితం పూర్తిగా మలుపు తిరిగింది. ఈమె 17వ ఏటలో వున్నప్పుడు 1851లో ఓ కుమారునికి జన్మనివ్వగా.. నాలుగు నెలల వయసులోనే ఆ బాలుడు మరణించాడు. దీంతో లక్ష్మీబాయి దంపతులు 'దామోదరరావు' అనే అబ్బాయిని దత్తత తీసుకున్నారు. ఆ దత్తతను ఆమోదించాల్సిందిగా బ్రిటీష్ వారికి వారు అర్జీ కూడా పెట్టుకున్నారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో 1953నవంబర్ 21 లో గంగాధరరావు మరణించాడు. దీంతో రాజ్యపాలన మొత్తం లక్ష్మీబాయి మీదే పడింది. ఆ తర్వాత లక్ష్మీబాయికి కష్టాలు మరిన్ని ఎక్కువయ్యాయి.

ఆనాటి బ్రిటీష్ గవర్నర్ అయిన డల్హౌసి... లక్ష్మీబాయి భర్త గంగాధర మరణించడంతో దామోదరరావును దత్తత తీసుకోవడం చెల్లదని, రాజ్యాన్ని బ్రిటీష్ వారికి స్వాధీనం చేసి వెళ్లాలని ఆమెని ఆదేశించాడు. అందుకు ఆమె ఏమాత్రం ఒప్పుకోలేదు. దీంతో బ్రిటీష్ వారు తమదైన పన్నాగాలు పన్ని, ఝాన్సీ రాజ్యంపైకి సరిహద్దు రాజ్యపాలకులను రెచ్చగొట్టింది. ఈ విషయాన్ని పసిగట్టిన లక్ష్మీబాయి.. తన రాజ్య సంరక్షణ కోసం నడుం బిగించి పెద్దఎత్తున సైన్యాన్ని తయారుచేసింది. ఇందులో భాగంగానే మహిళలకు సైతం శిక్షణనిచ్చి వారిని సైన్యంలో చేర్చుకుంది. ఈ సమయంలోనే ఆమె భారత స్వాతంత్ర్యంపై చైతన్యం కల్పించింది. ఈ క్రమంలోనే ఆమె సిపాయి ఉద్యమంలో పాలుపంచుకుంటున్న నానాసాహెబ్, రావుసాహెబ్, తాంతియా తోపేలతో చేతులు కలిపింది. ఇంతలోనే బ్రిటీష్ సేనలు ఝాన్సీలో ప్రవేశించి ప్రజల్ని నానా ఇబ్బందులకు గురిచేయడం మొదలుపెట్టాయి.

ఝాన్సీకి స్వేచ్ఛ కలిగించి లక్ష్మీబాయి ని స్వతంత్రుపరురాలు చేయటానికి తిరుగుబాటు దార్ల నాయకుడైన తాత్యా తోపే ఆధ్వర్యములో 20,000 మంది సైన్యం పంపబడింది. అప్పుడు బ్రిటిష్ వాళ్ళ దగ్గర 1,540 సిపాయిలు మాత్రమే ఉన్నప్పటికీ.. వీళ్ళు చాలా శిక్షణ పొందినవాళ్ళు కావడంతో అనుభవం లేని తోపే సిపాయిలు పారిపోయారు. లక్ష్మీబాయి బలగాలు బలహీనమవడంతో మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు నగర గోడలను చీల్చుకొని నగరాన్ని ఆక్రమించుకోగలిగాయి. ఆమె తన రక్షకులు చుట్టూ ఉండడంతో ఆ రాత్రి గోడ దూకి నగరం నుంచి పారిపోగలిగింది. బ్రిటిష్ సైన్యం క్రమంగా ఝాన్సీని ముట్టడించడం ప్రారంభించింది. రెండు వారాల పోరాటం తర్వాత ఆంగ్లేయులు నగరాన్ని చేజిక్కించుకోగలిగారు.

కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది. కల్పి అనే ప్రదేశానికి చేరుకుని తాంతియా తోపే అనే విప్లవ కారుణ్ణి కలుసుకోగలిగింది.

తాత్యా తోపే ఉండే తిరుగుబాటు దారులతో చేరింది. రాణి, తాత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు బలగాలను ఒకటి చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసారు. తరువాత వాళ్ళు కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. కాని.. 1858 జూన్ 17వ తేదీన రెండో రోజు యుద్ధంలో రాణి మరణించింది. ఆమె బుల్లెట్ గాయాలు తగిలి మరణించిందని సమాచారం. ఇలా ఈ విధంగా రెండు వారాలపాటు విదేశీ సైన్యంతో వీరోచితంగా పోరాడి, వీరమరణం పొందింది.

# తల్లికి వందనం రికార్డ్...




నెల్లూరు–సూర్యవాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లుగానే సూపర్ సిక్స్‌లో ప్రకటించిన పథకాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి.. అర్హుల ఖాతాలో నిధులు జమ చేసింది. ఈపథకం కింద కుటుంబంలో ఎంత మంది అర్హులుంటే వారందరికి తల్లికి వందనం అమలు చేసింది. స్కూళ్లు తెరిచిన రోజున అనగా జూన్ 12నే దీన్ని ప్రారంభించగా.. సాంకేతిక కారణాల వల్ల ఒక్క రోజు ఆలస్యమైంది. దాదాపుగా లబ్ధిదారులందరి ఖాతాలో తల్లికి వందనం నిధులు జమ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి తల్లికి వందనం పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రంగులు, బొమ్మల పిచ్చితో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని గొట్టిపాటి రవి ఆరోపించారు. కానీ కూటమి ప్రబుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే స్టూడెంట్స్‌కి మధ్యాహ్న భోజనంలో భాగంగా సన్నబియ్యం వడ్డించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం.. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు.. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్,కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.13 వేలు అందిస్తోంది. విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయి. తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికీ రూ.15000 చొప్పున సాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం.. పాఠశాలల అభివృద్ధికి అని చెప్పి.. ఈమొత్తం నుంచి రూ.2000 కట్ చేసి.. రూ.13000 విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇక అధిక సంతానం ఉన్న వారి ఖాతాల్లో భారీ ఎత్తున డబ్బులు జమ అయ్యాయి. అన్నమయ్య జిల్లాలోని ఓ కుటుంబానికి తల్లికి వందనం కింద ఏకంగా రూ.1.56 లక్షలు అకౌంట్లలోకి పడ్డాయి. లబ్ధిదారులది ఉమ్మడి కుటుంబం కావడం.. ఫ్యామిలిలో 12 మంది పిల్లలు ఉండటంతో ఇంత భారీ మొత్తంలో నిధులు జమ అయ్యాయి.

**ఒకే తల్లికి అంత మంది పిల్లలా**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమల్లో.. అక్కడక్కడా పొరపాట్లు జరిగినట్లు తెలుస్తోంది. తల్లికి వందనం పథకం కింద అర్హులైన విద్యార్థులకు ఏటా రూ.15000 అందిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారమే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు ప్రారంభించింది. జూన్ 12వ తేదీ తల్లికి వందనం నిధులు విడుదల చేశారు. జూన్ 13 నుంచి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమవుతోంది. ఈ క్రమంలోనే తమ కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం వచ్చిందని, ఐదుగురికి తల్లికి వందనం డబ్బులు వచ్చాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారుఅయితే తల్లికి వందనం పథకం అర్హుల తుది జాబితాలో పలుచోట్ల పొరబాట్లు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వాటిని సరిచేసే పనిలో ఉన్నారు. అర్హులైనవారి వివరాలను గ్రామ, వార్డు సచివా లయాల్లో అధికారులు ప్రదర్శించారు. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లాలో చాలా మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ప్యాపిలిలో 96 మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ఈ రకంగా ఇద్దరి విషయంలో జరిగింది. ప్యాపిలి సచివాలయం–3 పరిధిలో మౌనిక అనే మహిళ పేరును 96 మంది విద్యార్థులకు తల్లిగా చూపించారు. ప్యాపిలి సచివాలయం–4 పరిధిలో శోభ అనే మహిళను కూడా 96 మంది పిల్లలకు తల్లిగా చూపించారు. మరోవైపు తల్లికి వందనం పథకం అమలలో భారీగా అక్రమాలు జరిగాయంటూ కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఒకే తల్లి పేరు మీద 340 పిల్లల పేర్లు తల్లికి వందనం పథకం కోసం నమోదు చేశారంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అవుతోంది. ప్రతి గ్రామంలోనూ ఇలాగే ఒకే తల్లి పేరుతో 10 నుంచి 30 మంది వరకూ విద్యార్థుల పేర్లు నమోదు చేశారని.. వీరంతా టీడీపీ కార్యకర్త లేనంటూ పోస్టులు పెడుతున్నారు. తల్లికి వందనం పథకం పేరుతో టీడీపీ కార్యకర్తలకు భారీగా ఆర్థిక లబ్ధి చేకూర్చడానికి ప్రయత్ని స్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. అయితే ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమయం తెలుగు పరీక్షించగా.. తల్లికి వందనం పథకం 2025 రికార్డులలో మీరు చేర్చబడలేదంటూ సమాధానం వచ్చింది. దీంతో ఈ పోస్టు తప్పుదోవ పట్టించేదిగా భావించవచ్చు. మరోవైపు వైరల్ ట్వీట్లపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం క్లారిటీ ఇచ్చింది. తల్లికి వందనం పథకం అర్హులు, అనర్హుల జాబితా సంబంధిత గ్రామ సచివాలయాల్లో ప్రచురించామని పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హులైన విద్యార్తులకు సంబంధించిన నగదును ఇప్పటికే వారి తల్లులకు విడుదల చేశామని.. అర్హులై ఉండి, జాబితాలో పేర్లు లేని వారు తమ వివరాలు గ్రామ సచివాలయ శాఖ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. దరఖాస్తుదారుల ఫిర్యాదులను పరిశీలించి, అర్హులైతే వారికి కూడా లబ్ధి చేకూర్చుతామని.. తల్లిదండ్రులు లేని పిల్లలకు 'తల్లికి వందనం' నగదును సంబంధిత జిల్లా కలెక్టర్ అకౌంటుకు జమచేస్తున్నామని క్లారిటీ ఇచ్చింది. క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాత కలెక్టర్ ద్వారా వారికి కూడా తల్లికి వందనం నగదు అందజేస్తామని క్లారిటీ ఇచ్చింది. ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు కలిగిన తల్లుల జాబితానూ పున:పరిశీలించాక వారికి కూడా తల్లికి వందనం నగదు జమ చేస్తామని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత గల ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చు తామని పాఠశాల విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు

## - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
## - అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి- సూర్య వాస్తవం,జూన్ 16 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిఅధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగాపరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతంపరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకునిపరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితోప్రజలసమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు రాజంపేట పట్టణం అగ్రహారం కు చెందిన చల్లా నాగజ్యోతి ... ఒంటరి మహిళగా ఉన్న తనకు పింఛను మంజూరు చేయాలని జిల్లాకలెక్టర్కువిన్నవించుకున్నారు. గాలివీడు మండలం అలఖాన్ పల్లె కు చెందిన గాలివీటి శేఖర్ .. లక్కిరెడ్డిపల్లె మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో తన కుమార్తెకు ఐదవ తరగతిలో సీటు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామం జ్ఞానం వారి పల్లెకు చెందిన ఎం నాగయ్య... తనకు వికలాంగుల పించను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన రామన్నకు ఘన సన్మానం

**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం, జూన్ 16 :**

ఉమ్మడి జిల్లాల్లో సమాచార శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన జింకల రామన్నకు హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో సుదీర్ఘకాలం సమాచార శాఖలో పనిచేసి ఎంతోమంది పాత్రికేయుల మన్ననలు పొంది మధ్యతరగతి నుంచి వచ్చి ఉన్నత పదవులు అవరోదించారని తన 14వ ఏట పాముకాటుకు గురై కుడికాలు తీసివేసినప్పటికీ ఎక్కడ నిరుత్సాహ పడకుండా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలన్న దృఢ సంకల్పంతో అంగవైకల్యం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదివి నాలుగవ తరగతి ఉద్యోగంలో చేరి అనంతపురం జిల్లాలో దాదాపు 31 సంవత్సరాలు సమాచార శాఖలో పనిచేసి జిల్లా విభజన అనంతరం సత్యసాయి జిల్లాలో మూడు సంవత్సరాలు సూపర్వైజర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన రామన్న ఎంతోమంది పాత్రికేయులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన పిల్లలను మంచి చదువులు చదివించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన జింకల రామన్న హిందూపురం ప్రెస్ క్లబ్ లో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు అనంతరం రామన్న మాట్లాడుతూ హిందూపురం ప్రెస్ క్లబ్ పాత్రికేయులు తన సేవలను గుర్తించి ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎల్లప్పుడూ పాత్రికేయుల అభ్యున్నతి కోసమే కృషి చేస్తానని పదవి విరమణ పొందినప్పటికీ పాత్రికేయులకు లాంటి సమాచారాన్నైనా అడిగి తెలుసుకోవచ్చు అన్నారు హిందూపురం ప్రెస్ క్లబ్ ను నూతనంగా సుంద్రీకరించినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజనేయులు కార్యదర్శి ప్రశాంత్ లను అభినందిస్తూ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్ జాకబ్ గంగప్ప సూర్య ప్రకాష్ నాగరాజు అంజప్ప రాజేష్ శివకుమార్ రమేష్ గిరీష్ ప్రకాష్ నాగేంద్ర దాసప్ప విద్యార్థి సంఘం నాయకులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.



# టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల

## - టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
## . శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు ఎంపిక



**తిరుపతి-సూర్య వాస్తవం, జూన్ 16:**

టిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు, గవర్నంగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా ఎంపికైన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు. ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్నటిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో జె. శ్యామలరావుకు టిటిడి ఛైర్మెన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్మానం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వఝల రవి టిటిడి ఛైర్మెన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఛైర్మెన్ కోరారు.ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మీ, ఎస్. నరేష్ కుమార్, ఎండోమెంట్ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, ఎఫ్.ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో వెంకట సునీల్, పలువురు గవర్నంగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు

## - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, సూర్య వాస్తవం, జూన్ 16:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 12 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఆదిలక్ష్మి, కుడితి సుబ్రమణ్యం కోరారు. నగరంలోని కుమ్మరి తోపు నందు అదనంగా పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని, సంజయ్ గాంధీ కాలనిలో ఓ మహిళ అక్రమ నిర్మాణం చేపట్టి హాస్టల్ నిర్వహిస్తున్నారు ఆక్రమణలు తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద కాలువలు శుభ్రం చేయించాలని, కరకంబాడి డి మార్ట్ పక్కనున్న ప్రాంతంలో వేర్వేరు పేర్ల మీద బిల్లులు వస్తున్నాయి ఒకే పేరు మీద వచ్చేలా చూడాలని, రైల్వేకాలనిలో తవ్వి వదిలేసిన కాలువలు పూడ్చాలని, గిరిజన కళాశాలకు యుడిఎస్ కనెక్షన్ ఇప్పించాలని, పి.హెచ్ వర్కర్ గా పనిచేస్తూ నా భర్త మరణించాడని, తనకు ఉద్యోగం ఇప్పించాలని వనజ అనే మహిళ కోరారని, తనకు ఆస్తి లేకున్నా ఆన్లైన్ లో చూపించడం వలన తనకు పింఛన్ రావడం లేదు సరి చేయించాలని, జర్నలిస్ట్ కాలనిలో కుక్కల బెడద తగ్గేలా చూడాలని, తెలుగు తల్లి విగ్రహం కు కలశం ఏర్పాటు చేయాలని, బస్టాండ్ సమీపంలోని రోడ్లలో గుంతలు పూడ్చాలని, సత్యనారాయణ పురం వద్ద వేసిన కొత్త రోడ్డు నందు నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, కాటన్ మిల్లు నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# మదనపల్లెలో రియల్టర్ దారుణ హత్య

## -హత్య కేసులో వెలుగులోకి విస్తూపోయే నిజాలు..
## - భర్తను భార్య చంపించినట్లు అనుమానం..
## - పోలీసుల అదుపులో హతుని భార్య వనిత....





**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 16:** అన్నమయ్య జిల్లా మదనపల్లె బసినికొండలో రియల్టర్ నారపగారి గంగాధర్ (38) ఆదివారం అర్ధ రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. తీవ్ర కలకలం రేపిన హత్యోదంతంకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర, సీఐ కళా వెంకటరమణ కథనం.. మదనపల్లె బసినికొండ లోని బైపాస్ రోడ్డు సమీపాన ఉండే రామ తులసి కళ్యాణ మండ పానికి దగ్గరగా కాపురం ఉంటున్న రియల్టర్ నారపగారి కృష్ణమూర్తి కొడుకు గంగాధర్ (38) ను ఆదివారం అర్ధరాత్రి ఎవరో పథకం ప్రకారం దారుణం గా హత్య చేశారు. సమాచారం అందుకున్న డి.ఎస్.పి మహేంద్ర సీఐ కళా వెంకటరమణ ఎస్సై చంద్రమోహన్ ఘటన స్థలం మధ్యకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చులేక తరలించారు. హత్య జరిగిన ప్రదేశంలో పోలీసులు క్లూస్ టీంతో కీలక ఆధారాలు సేకరించి, ఈ హత్య కట్టుకున్న భార్య తన అనుచరులతో చేయించినట్లు పోలీసులు అనుమాణించారు. దీంతో వనితను సోమవారం ఉదయం అదుపులోకి తీసుకుని తమదైన స్టైల్ లో విచారణ చేపట్టారు.. పీలేరుకు చెందిన వనిత తో 2017లో గంగాధర్ కు పెళ్లయింది. వీరికి హిమప్రియ11, మోక్షిత్(10) పిల్లలు ఉన్నారు. బసిని కొండ బైపాస్ రోడ్డు లోని తన ఇంటిలోనే ఉంటున్నారు. గంగాధర్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తాడు.. గంగాధర్ తన తండ్రి కృష్ణ మూర్తిని ఆస్తి కోసం 2014లో హత్య చేసిన కేసులో నిందితుడు. స్థానిక బైపాస్లోని పొంతలచెరువులో పిన తల్లి ఉష, మరో పిన తండ్రి రామకృష్ణ లతో కలసి గంగాధర్ తన కన్న తండ్రి కృష్ణమూర్తి ని అప్పట్లో హత్య చేసి జైలుకు పోయి వచ్చాడు. ఈ కేసు క్లోజ్ కాగా, పెళ్లి చేసుకున్న గంగాధర్ 15 ఏళ్లుగా బైపాస్ లో ఉంటున్నాడు. గంగాధర్ భార్య వనిత మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటూ, పథకం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి భర్తను హత్య చేసినట్లు తెలిసింది. ఆరుగురు వ్యక్తులు రాత్రి 11గంటల సమయంలో గంగాధర్ ఉంటున్న ఇంట్లోకి ఒక్కసారిగా చొరబడి కర్రలు, రాళ్లతో దాడి చేసి భార్య వనిత కళ్ళు ఎదుటే భర్తను అతి కిరాతకంగా హత్య చేసారని పోలీసులను మొదట నమ్మించింది. లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు ఈ కేసులో పలు కీలక విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి.

గంగాధర్ ఇంట్లో పడుకున్న చోటే ప్రాణాలు విడిచినట్లు తెలుస్తోంది. భార్య వనిత, కూతురు హిమప్రియ, గంగాధర్, కొడుకు మోక్షిత్ వరుసగా పడుకుని నిద్దర పోయామని కూతురు హిమప్రియ చెబుతుండగా, హతుడి భార్య వనిత మాత్రం ఇంట్లోకి షడన్ గా ఆరుగురు వచ్చి, తన నోరు అనగబట్టి నా భర్తను గుర్తు తెలియని వ్యక్తులు తన కళ్ళ ముందే బండరాళ్ళతో కొట్టి చంపేశారు అంటుండడం, ఇంటిలోని సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో పలు అనుమానాలకు తెరలేపుతోంది. ఘటనా స్థలంలో నిందితులు ఉపయో గించిన బండరాయి. రక్తపు మరకలు ఉన్న బట్టలను పోలీసులు స్వాదీనం చేసుకొని, క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించారు. గంగాధర్ హత్య వెనుక భార్య వనిత హస్తం ఉందన్న అనుమానంతో ఆమెను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని దర్యాప్తు లోతుగా కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా రియల్టర్ గంగాధర్ ది దారుణ హత్య కావడంతో మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. నిధితులు వనిత తో పాటు మరెవరైనా పున్నారా అన్నకోనములు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. డి.ఎస్.పి మహేంద్ర మాట్లాడుతూ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, ఇప్పటికే ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయని చెప్పారు.





# జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా అవసరం ..

## - ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సీఎం లక్ష్యం : మంత్రి సవితమ్మ.





**శ్రీ సత్యసాయి బ్యూరో- (సూర్య వాస్తవం), జూన్ 16:** జీవితంలో ప్రతి ఒక్కరికి యోగ అవసరమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేతజౌళిశాఖమంత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం పెనుకొండ కియాపరిశ్రమప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కియా సి ఎ ఓ కబ్ డాంగ్ లీ, పెనుకొండ ఆర్ డి ఓ ఆనంద్, డిఆర్ డిఏ పిడి నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్, హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా ప్రభుత్వ శాఖ అధికారులు, పెనుకొండ మండలం అధికారులు, పలువురు పెనుకొండనియోజ కవర్గం ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కియా ఉద్యోగ సిబ్బంది, విద్యార్థులు, బ్రహ్మకుమారి ఈశ్వరీ కార్యకర్తలు, స్వయం సహాయక మహిళా బృందాలు, ఆశా , ఐసిడిఎస్ వర్కర్లు తదితరులు పెద్ద పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందుగా మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోరుకునే నాయకులని ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్న సదుద్దేశంతో యోగా కార్యక్రమాన్ని ప్రజలకు చేరువగా తీసుకురావడం జరిగిందన్నారు.

సుమారు 5 వేల సంవత్సరాల క్రితం సాంప్రదాయ చరిత్ర కలిగిన యోగాను సమాజంలోని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుత కాలంలో కలుషితమైన గాలి ,నీరు, తిండి వల్ల కలుషిత వాతావరణం ప్రభావం సహజంగా అనారోగ్యాలకు గురవుతుంటారని అందువల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిరోజు 1 గంట సమయాన్ని యోగా కోసం కేటాయిస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనునిత్యం యోగా సాధన చేస్తున్నారని, 75 సంవత్సరాలు వయస్సులో కూడా యువ నాయకునిగా ఎంతో ఉత్సాహంగా ,ఆరోగ్యకరంగా ఉన్నారంటే దీనికి యోగా సాధనే ప్రధాన కారణమని తెలిపారు. ప్రతిరోజు యోగా చేస్తూ ఏకాగ్రత తో ఒక గొప్ప విజన్ కలిగిన పరిపాలన దక్షునిగా ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సుపరిపాలన సేవలు అందించడం జరుగుతోందన్నారు. అంతేగాక మానసిక ఒత్తిళ్లను అధికమిస్తూ రోల్ మోడల్ గా అందరికీ స్ఫూర్తిదాయకునిగా ముఖ్యమంత్రి నిలుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. యోగావల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలు దీనిపై అవగాహన చేసుకొని ఆరోగ్య సంరక్షణ పొందాలని సూచించారు. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో ఉంచాలని ముఖ్యమంత్రి తపన పడుతున్నట్లు మంత్రి తెలిపారు. యోగా ప్రాధాన్యం గురించి సమాజంలోని ప్రతి పౌరుడు విధిగా తెలుసుకోవాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గత నెల 21 నుండి యోగా మాసో త్సవాలు జరుగుతున్నాయని , ఎంతోఉప్పొంగిన ఉత్సాహంతో యోగా కార్యక్రమాలు జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మానసిక ఒత్తిడిలను, శారీరక రుగ్మతలను అధిగమించి ప్రశాంతంగా జీవించాలంటే పూర్వం ఋషులు ,యోగులు అందించిన అపూర్వమైన మార్గాలను ప్రతి వ్యక్తి పాటించాలని మంత్రి సూచించారు.ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారని తెలిపారు. ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సంకల్పించిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ....నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.యోగ ప్రతిరోజు చేయడం వలన మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు. అలాగే శరీరంలోని రోగ నిరోధక శక్తి వృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు కియా ఉద్యోగ సిబ్బంది ఇతరులు అందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో క్రమం తప్పకుండా ప్రతిరోజు యోగ చేయాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా యోగా సాధన చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.

యోగా ప్రపంచ స్థాయిలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. దృఢమైన ఆరోగ్యవంతమైన ,శరీరమును నిశ్చలమైన ,మనస్సు, ఆత్మవిశ్వాసము ,పరస్పర ప్రేమ ,దయా, కరుణ మొదలుగు ఉత్తమమైన లక్షణములను పెంపొందించగల ఏకైక సాధనము యోగాబ్యాసమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ యోగా ప్రయోజనాలను అవగాహన చేసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయం, కదిరి నరసింహస్వామి దేవస్థానం, లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం, పెనుకొండ కియా ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఇన్చార్జ్ డిఎస్ పి మహేష్ తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో నరేష్, మున్సిపల్ కమిషనర్ సతీష్, కియా ప్రిన్సిపాల్ సోమశేఖర్ రెడ్డి, యోగ శిక్షకులు నారాయణరెడ్డి, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగాను అలవరచుకోవాలి

## - జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్
## -జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 16 :** అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్హా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రజలందరూ యోగా చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు.

అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్ కి, జైల్ లో జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

# అర్జీదారులు సంతృప్తిపడేలా పనిచేయాలి

## -పిజిఆర్ ఎస్‌లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



**శ్రీ సత్యసాయి బ్యూరో (సూర్య వాస్తవం) ,జూన్ 16 :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారులు సంతృప్తిచెందేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమా వేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, ఆర్డీవో సువర్ణ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, వారు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి-87, పెనుకొండ-66, ధర్మవరం-51, కదిరి 38 వినతులు మొత్తం 242 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై ఇజ్రాయిల్ దాడులు దురాక్రమణ చర్య

## - తమిళనాడు సీఎం స్టాలిన్....



**-సూర్యవాస్తవం, జూన్ 16:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఇటీవల చేసిన ఎటువంటి కవ్వింపు లేకుండా దాడులను "నిర్లక్ష్యపు దురాక్రమణ చర్య"గా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శనివారం విమర్శించారు మరియు ఇది ఈ ప్రాంతంలో మరియు వెలుపల విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు."ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఒక నిర్లక్ష్యపు దురాక్రమణ చర్య, ఇది విస్తృత యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉంది" అని సీఎం ఎక్స్ పై పోస్ట్‌లో అన్నారు. గాజాపై నిరంతర బాంబు దాడి మరియు పాలస్తీనా పౌరుల బాధలతో కలిసి, ఈ హింసాత్మక మార్గాన్ని ఖండించాలి" అని స్టాలిన్ రాశారు.' 'ప్రపంచం సంయమనం, న్యాయం మరియు అర్థవంతమైన దౌత్యం కోసం ఒత్తిడి చేయాలి" అని ఆయన అన్నారు.

# టైప్, షార్ట్ హ్యాండ్‌లో సిద్దవటం విద్యార్థిని ప్రతిభ




**సిద్దవట- (సూర్యవాస్తవం),జూన్ 16 :** టైప్, షార్ట్ హ్యాండ్‌లో రాష్ట్ర స్థాయిలో సిద్దవటం దిగువపేట గాంధీవీధికి చెందిన పాలెం నిఖిత అనే విద్యార్థిని ప్రతిభ చాటింది. విద్యార్థిని తండ్రి పాలెం బాబు రామ్ సోమవారం మాట్లాడుతూ తిరుపతిలో ఆదివారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సంఘం ప్రతినిధులతో కలిసి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టైప్, షార్ట్ హ్యాండ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారి భవితకు మంచి పునాది ఏర్పడుతుందని ఏపీ టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు పేర్కొన్నారు. కడపకు చెందిన గీత (టైప్, షార్ట్ హ్యాండ్), నిఖిత (షార్ట్ హ్యాండ్) మొదటి ర్యాంకు సాధించారు. దీంతో అతిథులు వీరికి బహుమతులు అందజేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏజీకే మూర్తి, ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

# నూతన గ్రామ పంచాయితీ ఈఓని కలిసిన సచివాలయ సిబ్బంది



**పామిడి- సూర్య వాస్తవం, జూన్ 16:**పామిడి గ్రామపంచాయతీకి నూతన కార్యనిర్వాహణ అధికారీగా బాధ్యతలు చేపట్టిన గ్రేడ్ 1 ఈఓ యాడికి నుండి పామిడికి బదిలీపై వచ్చిన అశ్వర్థ నాయుడుని సోమవారం రోజున పామిడి సచివాలయర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు ఈశ్వరయ్య, రవికుమార్, సుధాకర్,నాగరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శ్రీ సత్య సాయి జిల్లా సహాయ సంచాలకులుగా వేణుగోపాల్ రెడ్డి

**శ్రీ సత్య సాయి బ్యూరో, (సూర్య వాస్తవం) జూన్ 16 :** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు, డీఐపీఆర్వోగా పి.వేణుగోపాల్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా కలెక్టర్ టి.ఎస్, చేతన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..వైయస్సార్ కడప జిల్లా లో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీల్లో భాగంగా తాను శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యినట్లు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ సత్య సాయి బాబా నడియాడిన పుట్టపర్తిలో బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వర్తించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు.సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వేణుగోపాల్ రెడ్డి గతంలో తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, వైయస్సార్ కడప జిల్లాల్లో విధులు నిర్వర్తించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, కడప కార్యాలయంలో డివిజనల్ పిఆర్వోగా పనిచేస్తూ..శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తికి బదిలీపై వచ్చిన డి. మస్థాన్ సాహెబ్ కూడా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఏఈఐఈ రామాంజనేయులు, డివిజనల్ పిఆర్వో మస్థాన్ సాహెబ్, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలిపారు.



# హమాలీలు కాదు.... విద్యార్థులు...!

- బరువెక్కిన పిల్లల బడి బ్యాగులు
- పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభావం
- నిబంధనలకు తూట్లు
- ఈ బరువుకి విముక్తి లేదా...?





**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 16:** ఒత్తిడి లేని విద్యను ఆడుతూ పాడుతూ అభ్యసించాల్సిన విద్యార్థులు పుస్తకాల సంచుల మోతతో వంగిపోతున్నారు. బ్యాగ్ భారం తగ్గించాలని 2006లో చట్టం వచ్చి ఏళ్ళు గడిచిన అది అమలు మాత్రం నోచుకోలేక పోయింది. బ్యాగ్ నిండా పుస్తకాలను మోస్తూ బాల హమాలీలుగా అవతారం ఎత్తుతున్నారు. ఇంకో పక్కా...ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒత్తిడితో కూడిన విద్యా బోధనతో విద్యార్థులు నానా అవస్థలూ పడుతున్నారు. బండెడు పుస్తకాలతో కుస్తీ పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారు. కేజీల కేజీల బరువైన పుస్తకాలను మోస్తూ పాఠశాల విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చదువు కొనేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బడి పుస్తకాలను మోయడం వల్ల వేలాది మంది పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వైద్యులు గగ్గోలు పెడుతున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల భారం ఎక్కువగా ఉంటుంది. దీన్ని అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు...

**పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల పై ప్రభావం:** అధిక బరువు గల స్కూల్ బ్యాగ్ పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల పై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా వారి వెన్ను, భుజాలు, మెడ మరియు కాళ్ళకు హాని కలిగిస్తుంది. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్ను, మోకాళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది. బరువు ఎక్కువ ఉన్న



స్కూల్ బ్యాగ్ పిల్లల చదువుపై కూడా ప్రభావం చూపుతుంది, ఎందుకంటే వారు తరగతి గదిలో ఎక్కువ అలసటగా ఉంటారు. పిల్లలు తమ శరీర బరువులో 10% కంటే ఎక్కువ బరువున్న బ్యాగులను మోయకూడదని సిఫార్సు చేయబడింది. బ్యాగు బరువుతో పిల్లలకు గుని వచ్చే ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు..

**నిబంధనలకు తూట్లు:** చిల్డ్రన్స్ స్కూల్ బ్యాగ్ యాక్ట్ - 2006 ప్రకారం విద్యార్థి శరీర బరువులో పుస్తకాల బరువు 10 శాతం మించకూడదు. అంటే 30 కిలోలున్న విద్యార్థికి 3 కిలోల బరువుకు సమానంగా బుక్స్ బ్యాగ్ ఉండాలి. కానీ ఒకటో తరగతి చదివే విద్యార్థి శరీర బరువు 15 కేజీలుంటే పుస్తకాల బ్యాగ్ 1.5 కిలోలకు బదులు దాదాపు 5 కిలోలు ఉంటోంది. ఎనిమిదో తరగతి విద్యార్థి బరువు 35 నుంచి 40 కిలోలుంటే... పుస్తకాల బరువు దాదాపు 12 కేజీలు ఉంటోంది. ఇందులో మరో కారణమూ ఉంది. తమ పాఠశాలల్లోనే పుస్తకాలు కొనాలనే నిబంధనలు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అమలు చేస్తుండటంతో బుక్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అంటే దాదాపు శరీర బరువు కంటే 30 నుంచి 40 శాతం ఎక్కువగా ఉండటంతో విద్యార్థి వెన్ను విరుగుతోంది. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ అధికారులు బ్యాగుల బరువును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బకాయిల మోత-విద్యార్థులకు వాత

- పేదింటి బిడ్డల ఉన్నత చదువులకు కూటమి సర్కారు గండి
- ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం
- నియోజకవర్గ వైయస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయికుమార్ రెడ్డి

**చెన్నూరు -సూర్య వాస్తవం, జూన్ 16:**

రాష్ట్రంలో ఉన్నత విద్య పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని విద్యార్థులతో పాటు కళాశాలల యాజమాన్యాల దుస్థితి దినదిన గండంగా తయారైందని వైయస్సార్సీపి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన చెన్నూర్ లో విలేకరులతో మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం గుది బండగా మారిందని ఆయన కూటమి ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు.'ఫీజు రీయింబర్స్మెంట్' బకాయిలు కొండలా పేరుకు పోవడంతో కళాశాలల మనుగడ, విద్యార్థుల భవిష్యత్తు పెను ప్రమాదంలో పడిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం సకాలంలో 'ఫీజు చెల్లింపులు చేయక పోవడం తో యావత్ కళాశాలల ఉనికికే ప్రశ్నార్థకంగా మిగిలిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో దాదాపు రూ.4,200 కోట్లు ఫీజు రీయిం బర్స్మెంట్, రూ.2,200 కోట్లు హాస్టల్ మెయిం టెనెన్స్ చార్జీలు (వసతి దీవెన) మొత్తంగా రూ.6,400 కోట్లు పెండింగ్ లో పెట్టడం దారుణమని ఆయన అన్నారు. వాస్తవానికి అధిక శాతం కళాశాలలు విద్యార్థుల ఫీజులపైనే ఆధారపడి నిర్వహణను చేపట్టడం జరుగుతుందని. సకాలంలో కూటమి ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయాయని ఆయన తెలిపారు. కళాశాలలో అధ్యాపకులకు, బోధ నేతర సిబ్బందికి జీతాలు చెల్లించలేక కళాశాల యాజమాన్యాలు కొట్టుమిట్టాడు తున్నాయని ఆయన అన్నారు. ఈ పరిణామాల ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన బోధన లభించడం లేదని అధునాతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా కళాశాలలు అప్ గ్రేడ్ అవలేక మూస పద్ధతిలోనే కొనసాగడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో కళాశాల యాజమా న్యాలు ఉన్నప్పుడు నైపుణ్యం కలిగిన సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారని అరకొర సిబ్బందితో బోధనను సాగించాల్సిన దయ నీయ పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులకు కోలుకో లేని నష్టం కలుగుతోందని ఆయన బాధను వ్యక్తం చేశారు. విద్యార్థులకు హాస్టల్ మెయింటెనెన్స్ కింద అందించే మొత్తాన్ని కూడా నిలిపి వేయడంతో పేదింటి బిడ్డలకు ఉన్నత విద్య భారంగా మారిందని గతంలో వసతి దీవెన కింద ఈ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేసినప్పుడు కళాశాలల హాస్టల్లో విద్యార్థులు సకాలంలో చెల్లిం పులు చేసేవారని తెలిపారు. ఆ విధంగానూ కళాశాలలు ఆర్థికం గా బలంగా ఉండేవని నేడు పరిస్థితి లేక దీనస్థితిలో విద్యావ్యవస్థ ఉండడం బాధాకరమన్నారు. ఇలాంటి తరుణంలో విద్యార్థులు కళాశాల యజమానులు ప్రభుత్వ తీరుపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిందని. పీజు



రీయింబర్స్మెంట్ వ్యవస్థను తీవ్రంగా నాశనం చేసిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంవిద్యార్థులు హాయిగా కళాశాలలకు వెళ్లి చదువుకునే వాతావర ణాన్ని దెబ్బ తీసిందని ఈ ప్రభుత్వం ప్రైవేటు కళాశాలల యాజమా న్యాలకు సైతం కంటిమీద కునుకు లేకుండా ఆర్థిక కష్టాల్లోకి నెట్టేసిందని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ముగిసినా ఇప్పటికీ పీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులు చేయకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని. ఎన్నిసార్లు ప్రభు త్వానికి, అధికారులకు విజ్ఞప్తులు చేసినా ఫలితం శూన్యమేనని ప్రభుత్వ తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయని లేని పక్షంలో ప్రభుత్వంపై అటు విద్యార్థి విభాగాలు ఇటు కళాశాల యాజమాన్యాలు ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాకాని పక్షంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు త్వరలో కోర్టులోనే తేల్చుకుంటామని హెచ్చరికలు జారీచేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఈ పరిణామాలన్నీ పూర్తిగా దిగజారిన విద్యా రంగ పరిస్థితికి అద్దం పడుతున్నాయనిన వాస్తవానికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రైవేటు కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని 'క్వార్టర్' (మూడు నెలలు) ప్రాతిప దికన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలయ్యేలా షెడ్యూల్ను అమలు చేసిందని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా చెల్లింపులు చేయడంతో పారదర్శ కతతో పాటు యాజమాన్యాల నుంచి జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించిందని ఆయన తెలిపారు. కానీ, కూటమి ప్రభుత్వం క్వార్టర్ను కాస్తా.. ఆరు నెలలకు ఒకసారికి మార్చిందాని తల్లుల ఖాతాల్లోకి బదులు కళాశాలలకు నేరుగా ఫీజులు చెల్లిస్తామని చెప్పడం జరిగిందని. కానీ విద్యా సంవత్సరం ముగిసినప్పటికీ ఫీజులు చెల్లించక పోవడం తో ప్రైవేటు కళాశాలల నిర్వహణ దెబ్బతిని ఉన్నత విద్య ప్రమాదంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ను అమలు చేసిన చరిత్ర దేశంలో వైఎస్ జగన్ కే దక్కుతుంది. అంతకు ముందు వరకు ప్రభుత్వం నుంచి అరకొర చెల్లింపులు ఉండటంతో పేదింటి బిడ్డలు ఉన్నత చదువుల కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. కానీ, 2019 తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఐదేళ్లు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సాగిన చదువులు ఏడాదిగా కుదుపులకు గురవుతున్నాయని విద్యార్థుల చదువులను బాధ్యతగా తీసుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రాజకీయ ధోరణితో అందకారంలోకి నెడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024 మార్చి వరకు షెడ్యూల్ ప్రకారం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల య్యాయి. ఆ వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో విద్యార్థులకు క్రమం తప్పకుండా చెల్లించే ఫీజులను కూటమి నాయకులు కుట్రలతో అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా ఫీజుల చెల్లింపుల షెడ్యూల్ విధానాన్ని నాశనం చేసిందని ఆయన కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. 2024 ఏప్రిల్ నుంచి ఇప్పటిదాక మొత్తంగా ఆరు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు, ఏప్రిల్-మేలో ఇవ్వాల్సిన వసతి దీవెన (హాస్టల్ మెయింటెనెన్స్ చార్జీలు) నిధులను కూటమి ప్రభుత్వం విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఫలితంగా లక్షలాది మంది పేదింటి విద్యార్థుల కుటుంబాల్లో అందోళన నెలకొందని. అప్పులు చేసి సర్టిఫికెట్లు, పరీక్షలకు హాల్ టికెట్లు తీసుకుంటున్న దుస్థితి కనిపిస్తోంది ఆయన కూటమి ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు.

**రూ.6,400 కోట్ల బకాయిలు**

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ మెయింటెనెన్స్ చార్జీల చెల్లింపుల కింద కూటమి ప్రభుత్వం సుమారు రూ.6,400 కోట్లు బకాయిలు పెట్టింది. ఇందులో విద్యార్థుల హాస్టల్ ఖర్చుల కింద రూ.2,200 కోట్ల చెల్లింపులకు మంగళం పాడేసింది. అసలు ఎక్కడా ఆ ఊసే ఎత్తడం లేదు. కేవలం ఫీజు రీయింబర్స్మెంటిపై ఆడపాదడపా మాట్లాడుతూ.. సకాలంలో చెల్లింపులు చేసేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోంది. కానీ, ఇప్పటికీ రూ.4.200 కోట్ల వరకు బకాయిలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలనను మొదటి నుంచి ప్రారంభిస్తామంటే చట్టాలు, రాజ్యాంగం అంగీకరించవు. అందుకే ఏ ప్రభుత్వమైనా తప్పనిసరిగా కొనసాగిం చాల్సిన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే 2014-19లో టీడీపీ హయాంలో 16.78 లక్షల మంది విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.1,778 కోట్లను వైఎస్సార్సీపీ ప్రభుత్వం తక్షణ బాధ్యతగా బావించి చెల్లింపులు చేసింది.

**బడ్జెట్లోనూ విద్యకు లోటే**

ఒక విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్మెంట్ క్కు రూ.2,800 రోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చుల కింద రూ.1,100 కోట్లు కలిపి రూ.8,000 కోట్లు వెచ్చించాలి. కానీ, 2024-25కు నిధులు ఏమీ విదల్చక పోగా, 2025-28 విద్యా సంవత్సరానికి బడ్జెట్లో రూ.8,900 కోట్లు కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసింది. విద్యార్థుల భవిష్యత్తుకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన కింద రూ.12,609.68 కోట్లు, వసతి దీవెన కిం ద రూ.4275.76 కోట్లు విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసింది. టీడీపీ ప్రభుత్వ బకాయి లతో కలిపితే మొత్తం రూ.18,663.44 కోట్లు ఉన్నత విద్య కింద ఉచిత చదువులకు ఖర్చు పెట్టింది.

## ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం



**హిందూపురం రూరల్- (సూర్య వాస్తవం ) జూన్ 16 :** హిందూపురం మున్సిపల్ పరిధిలోని సడ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 50వేల 116 రూపాయలు విరాళంగా అందించి తమ భక్తిని చాటుకున్న పుల్లారెడ్డి సందర్భంగా పుల్లారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో దృఢ సంకల్పంతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రధానంగా ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంటారు సడ్లపల్లి లో వెలసిన అతి పురాణతమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దాతల సహకారంతో ఆలయ పునరుద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగానే ఆలయ అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు పుల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి కమిటీ సభ్యులకు50 వేలు116 రూపాయలు అందించారు ఆలయ అభివృద్ధి కోసం సహకరించిన పుల్లారెడ్డి కీ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం

-పేదలకు సాయం చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉంది

-టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి



**రాయచోటి- జులై16, సూర్య వాస్తవం:** పేదలకు సాయం చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మౌర్యా రెడ్డి అన్నారు.సోమవారం పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాల యంలో ఆయన మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి పట్టణానికి చెందిన షేక్ షర్మిల కుమారుడు మహమ్మద్ షముద్ విద్య అవస రాలకు సంబంధించి కడపలో కోచింగ్ తీసుకు నేందుకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూవిద్య,వైద్య,ఆర్థిక పరంగా పేదలకు సాయం చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు, ధనికులు, పేదల అవసరాలకు ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా ఆయనవారినికోరారు. రాయచోటి పట్టణానికి చెందిన షేక్. షముద్ చాలా పేద కుటుంబా నికి చెందిన వ్యక్తిని ఇతనికి విద్యఅవసరాలకుసంబంధించి మండిపల్లినాగిరెడ్డిమెమోరియల్ ట్రస్టు ద్వారా ఆర్థికసహాయం అందుకున్న వారు మంత్రికి, మౌర్య రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యోగాంధ్ర ఏర్పాట్లను పర్యవేక్షించనున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి

- మంత్రికి ఘనస్వాగతం పలికిన రవాణా, ఆర్టీసీ అధికారులు



**రాయచోటి/విశాఖపట్నం- జూన్ 16, సూర్య వాస్తవం:** జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం సాయంత్రం విశాఖపట్నం నగరానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు. విమానాశ్రయంలో మంత్రికి రవాణా, ఆర్టీసీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నగర పర్యటన సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లనుసమీక్షించనున్నారు. అలాగే శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు కుటుంబాన్ని పరామర్శించనున్నారని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోమవారం 'ఆంధ్రపత్రిక' విలేఖరికి వాట్సాప్ మెసేజ్ ద్వారా సమాచారాన్ని అందించారు.

## అగ్రికల్చర్ ఆఫీసర్ని కలిసిన టిడిపి నాయకులు

**పామిడి- సూర్య వాస్తవం, జూన్ 16:** పామిడి పట్టణానికి నూతనంగా విచ్చేసిన అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ్ కుమార్ ని ఆయన ఛాంబర్ నందు సోమవారం రోజున పామిడి పట్టణ చెందిన ముఖ్యనాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలమాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈకార్యక్రమంలో బొల్లు శ్రీనివాస రెడ్డి, కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ,కరూర్ శివశంకర్, బొమ్మ మోహన్, తిమ్మప్ప, సంజీవ, ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.



# తల్లి ప్రేమలాంటి సినిమా




ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న కాంబోలో రూపొందిన పాన్-ఇండియా మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌ఎల్‌వీసీ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈనెల 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. 'కుబేర' ట్రైలర్‌ని లాంచ్ చేసిన అనంతరం దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ,'శేఖర్ కమ్ముల చాలా దృఢ నిశ్చయం కలిగిన మనిషి. తను నమ్మిన సిద్ధాంతానికి ఏది అడ్డు వచ్చినా ఒక్క ఇంచ్ కూడా పక్కకు జరగరు. ఆ క్వాలిటీని నేను చాలా ఎడ్మైర్ చేస్తాను. ఆయన అంటే నాకు అపారమైన గౌరవం. నాగార్జున, శేఖర్ కమ్ముల, టైటిల్ కుబేర.. ఈ అనౌన్స్మెంట్ వచ్చిన వెంటనే ఫెంటాస్టిక్‌గా అనిపించింది. ధనుష్ కూడా ఇందులో ఉన్నారని తెలిసిన తర్వాత అద్భుతమైన కాంబినేషన్ అనిపించింది. ట్రాన్స్ అఫ్ కుబేర రిలీజ్ అయిన తర్వాత మైండ్ బ్లోయింగ్ అనిపించింది. ఒక రిచ్ ప్రపంచంలో నాగర్జున, పూర్ ప్రపంచంలో ధనుష్ .. సినిమా కథ గురించి ఏమి చెప్పకుండా ఈ రెండు క్యారెక్టర్స్‌ని చూపించడం చాలా ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. శేఖర్ కమ్ముల తన సినిమాని ట్రైలర్‌లోనే చెప్పేస్తారు. కానీ కుబేర విషయానికి వస్తే నాకు ఒక సస్పెన్స్ సినిమా లాగా అనిపిస్తుంది. నాగార్జునని, ధనుష్‌ని ఎలా కలిపిపాడు? వాళ్ళ మధ్య డ్రామా ఏంటి? అనేది చాలా క్యూరియాసిటిగా అనిపిస్తుంది. దీని కోసం ఈగర్‌గా ఎదురుచూస్తున్నాను. ట్రైలర్ ఆసక్తిని మరింత పెంచింది. మైండ్ బ్లోయింగ్ విజువల్స్. ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంది. ప్రతిది టాప్ క్లాస్‌లో ఉన్నాయి. దేవిశ్రీ ఇచ్చిన నాది నాది సాంగ్, కుబేర థీమ్ ఇవన్నీ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి' అని తెలిపారు.

'ఇది కేవలం శేఖర్ కమ్ముల ఫిల్మ్. మేమందరం ఇందులో పాత్రలు మాత్రమే. ఆయన కంఫర్ట్ జోనర్ నుంచి బయటికి వచ్చి తీసిన సినిమా. మమ్మల్ని కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చాడు. 'మాయాబజార్' చూసినప్పుడు అది కె.వి రెడ్డి ఫిల్మ్ అంటాం. అలాగే 'కుబేర' కూడా శేఖర్ కమ్ముల చిత్రం' అని నాగార్జున చెప్పారు. హీరో ధనుష్ మాట్లాడుతూ,'ఇది నాకు 52వ తమిళ్ సినిమా, రెండవ తెలుగు సినిమా. ఇందులో అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చినందుకు శేఖర్‌కి ధన్యవాదాలు. నాగార్జునతో వర్క్ చేయడం ఫెంటాస్టిక్ ఎక్స్‌పీరియన్స్. రష్మిక హార్డ్ వర్క్ చేసింది. ఇది నాకు చాలా స్పెషల్ చిత్రం' అని అన్నారు.

ప్రతి సినిమా కూతురు లాంటిది, కొడుకు లాంటిదని చెప్తుంటాను. 'కుబేర' మాత్రం తల్లి ప్రేమ లాంటిది. బిచ్చగాడు అయినా కోటీశ్వరు డైన తల్లి ప్రేమ ఒక్కటే. అలాంటి ఐడియా లజీతో కథ రావడం అదృష్టంగా భావిస్తున్న. సినిమా చాలా బాగా వచ్చింది. ఇది చాలా కొత్త సినిమా. ఇంతకుముందు మీరు ఎప్పుడు చూడని సినిమా. అంత ఫ్రెష్‌గా ఉంటుంది. ఏ రాష్ట్రంలో ఆడియన్స్ అయినా ఇది మా సినిమా అనుకునేలా వచ్చింది. ట్రూ పాన్ ఇండియన్ మూవీ. ఇందులో నవ్వు, ఎమోషన్, ఏడుపు, థ్రిల్, ఆశ్చర్యం, బాధ అన్ని కలగలిపి ఉంటాయి. నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ సినిమా పట్ల చాలా హ్యాపీగా ఉన్నారు. ఈ సినిమా డబ్బులు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఇది ఖచ్చితంగా అందరిని ఎంటర్‌టైన్ చేస్తుంది.

– డైరెక్టర్ శేఖర్‌కమ్ముల



## 'కన్నప్ప' అద్భుతం : రజనీకాంత్

దిగ్గజ నటులు రజనీకాంత్, మోహన్ బాబు కలిసి నటించిన 'పెద రాయుడు' చిత్రానికి ముప్పై ఏళ్లు నిండాయి. ఈ సందర్భంగా చెన్నైలో వీరిద్దరూ కలుసుకుని, నాటి జ్ఞాపకాల్ని రీ కాల్ చేసుకున్నారు. జూన్ 15, 1995న విడుదలైన ఈ చిత్రం తెలుగు సినిమా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుంది. సినిమా విడుదలై ముప్పై ఏళ్లు అవుతున్న సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న క్రమంలోనే రజనీకాంత్ 'కన్నప్ప' సినిమాను కుటుంబ సమేతంగా ప్రత్యేకంగా వీక్షించారు. ఈ చిత్రాన్ని వీక్షించిన ఆయన తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. సినిమా అద్భుతంగా ఉందని విష్ణుని కొనియాడారు. ఈ మేరకు విష్ణు మంచు సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. ''కన్నప్ప' చిత్రాన్ని రజినీకాంత్ ప్రత్యేకంగా వీక్షించారు. సినిమాను చూసిన తరువాత నన్ను గట్టిగా హత్తుకున్నారు. 'కన్నప్ప' ఎంతో నచ్చిందని ఆయన అన్నారు. ఈ క్షణం కోసం నేను గత 22 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాను. నా నటనను ఆయన ఎప్పుడు మెచ్చుకుంటారు.. ఇలా ఎప్పుడు హత్తుకుంటారు అని అనుకుంటూ ఉన్నాను.. ఆ కల ఇప్పుడు నెరవేరింది. నాకు ఈ రోజు ఎంతో ఆనందంగా, సంతోషంగా, గర్వంగా ఉంది' అని అన్నారు. మోహన్ బాబు కూడా సోషల్ మీడియాలో స్పందిస్తూ,'జూన్ 15కి 'పెద రాయుడు' రిలీజై 30 ఏళు పూర్తయ్యాయి. అదే రోజు నా ప్రియ మిత్రుడు రజినీకాంత్ 'కన్నప్ప' చిత్రాన్ని వీక్షించారు. ఆయన తన ఫ్యామిలీతో సహా మూవీని చూశారు. సినిమా చూసిన తరువాత ఆయన కురిపించిన ప్రేమ, ప్రశంసలు, ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేను' అని చెప్పారు.



## నేరుగా ఓటీటీలో కీర్తి సురేష్ సినిమా..

'ఉప్పు కప్పురంబు' టైటిల్‌తో ఓ సినిమా రానుంది. ఇందులో కీర్తి సురేశ్– సుహాస్ నటిస్తున్నారు. ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలోనే రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ తన ఓటీటీ ప్లాట్‌ఫామ్ కోసం రూపొందించిన ఒరిజినల్ మూవీ ఇది. ఐవి శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎల్లనార్ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధికా లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ కథ అందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. జూలై 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. 'చిట్టి జయపురం గ్రామవాసులు అందించే వినోదాల విందుకు సిద్ధంగా ఉండమ'ని ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.






## భారత్ తొలి ప్రత్యర్థి శ్రీలంక

**- సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే ప్రపంచ కప్**

**- షెడ్యూల్, వేదికలను ప్రకటించిన ఐసిసి**

మహిళల వన్డే ప్రపంచ కప్ షెడ్యూల్, వేదికలను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) సోమవారం విడుదల చేసింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీ తొలి రోజే టీమిండియాజట్టు శ్రీలంకతో తలపడనుంది. అయితే.. ఇక భారత్ ఐ పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే అక్టోబర్ 5న కొలంబో వేదికగా జరగనుంది. పాకిస్తాన్ జట్టు భారత వేదికల్లో ఆడడానికి నిరాకరించడంతో ఆ జట్టు ఆడే మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరగనున్నాయి. కొలంబో వేదికగా మొత్తం 11 లీగ్ మ్యాచ్‌లు జరగనున్నట్లు తాజాగా ఐసిసి ప్రకటించింది. ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగుతోంది. టైటిల్ ఫేవరెట్ దేశాల్లో టీమిండియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. సెప్టెంబర్ 30న జరిగే తొలిపోరులో శ్రీలంకతో టీమిండియా పోరుతో తలపడనుంది. అక్టోబర్ 1న న్యూజిలాండ్‌తో ఆసీస్ తలపడనుంది. అక్టోబర్ 29న కొలంబో లేదా బెంగళూరులో తొలి సెమీ ఫైనల్ జరుగనుండగా.. అక్టోబర్ 30న బెంగళూరులో రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఉండనుంది. టైటిల్ విజేతను నిర్ణయించే ఫైనల్ పోరు నవంబర్ 2న జరుగనుంది. ఈ మ్యాచ్‌కు బెంగళూరు లేదా కొలంబో వేదిక కానుందని ఐసిసి వెల్లడించింది.

# పొట్టోడే కానీ.. గట్టోడు

**- సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్‌కు గట్టి సమాధానం**

**- 27ఏళ్ల తర్వాత దక్షిణాఫ్రికాకు ఐసిసి ట్రోఫీ అందించిన బవుమా**




వర్ణవివక్షకు ప్రపంచంలోనే పెద్ద పేరున్న దేశ జట్టుకు ఓ నల్లజాతీయుడు కెప్టెన్ కావడమే కాదు.. ఆ తెల్ల కెప్టెన్లకు చేతకాని కప్పును సాధించిపెట్టాడు. 'ప్రతిభ ఎవడి సొత్తు కాదు' అంటూ తలెగరేశాడు. క్రికెట్ మక్కా లార్డ్స్ స్టేడియంలోనే ఈ గొప్ప విజయాన్ని దక్కించుకోవడం మరో విశేషం. చాలామందికి అందులో మ్యాచ్ చూడటమే ఓ కల. అందులో ఆడటం మరో పెద్ద కల. అక్కడ ఆ స్టేడియం ఉన్న గడ్డ మీద టెస్ట్ క్రికెట్ చాంపియన్‌షిప్ గెలిచిపెట్టడం ఇంకా పెద్ద పెద్ద పెద్ద కల.. దాన్ని నెరవేర్చాడు దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా.

ప్రతిష్ఠాత్మక ఐసిసి టోర్నమెంట్‌లలో గెలుపు ముంగిట బోల్తాపడటం ఆ జట్టుకు పరిపాటి.. చివర్లో చతికిలపడడం దాని నైజం%ౌ% అంటూ విమర్శలు గుప్పించే వారికి గట్టి సమాధానం ఇచ్చాడీ దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా. అంతేనా..? ఇంకేమీ లేదా..? అంటే.. తను ఈ స్థాయికి రావడానికి ఎంతో వివక్షను, మరెన్నో అవమానాలను భరించాడు. కెప్టెన్ కాగానే తనపై బోలెడు విమర్శలు గుప్పుమన్నాయి. 'కోటా ప్లేయర్' అంటూ వెక్కిరింపులు, ఐదున్నర అడుగులున్న పొట్టోడు అంటూ ట్రోలింగ్స్.. ప్రత్యేకించి బాడీ షేమింగ్, దేహం నలుపు అంటూ మోహం మీదే ఈసడింపులు%ౌ% వాటన్నింటినీ నిశ్శబ్దంగా భరిస్తూ, ఎదుగుతూ, సాన పెట్టుకుంటూ వచ్చాడు. 'చేతలే ప్రతి ఒక్క అవమానానికి సమాధానం' అనే భావన ఎంత గొప్పదో క్రీడా ప్రపంచానికి రుచి చూపించాడు. 'ఎత్తు, వర్ణం కాదురా.. గుండెలో దమ్ముండాలి.. బుర్రలో సరుకుండాలి' అంటూ.. తనపై వచ్చిన విమర్శలకు, తనపై విమర్శలు గుప్పించిన ప్రతి ఒక్కరి నోటికి తాళం వేసేలా సఫారీ జట్టుకు 27 ఏళ్ల తర్వాత మరో ఐసిసి ట్రోఫీని అందించాడు. ఆ సాధించిన కప్ కూడా ఆషామాషీ కప్ కాదు. ఏకంగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) గదను సగర్వంగా దక్షిణాఫ్రికాకు దక్కేలా చేశాడు. ఈ విజయం తన వ్యక్తిగతం కాదు, వివక్షల మీద, వెక్కిరింపుల మీద సాధించిన గెలుపుగా క్రీడా ప్రపంచానికి సమాధానమిచ్చాడు. ఈ విజయం తాను సాధించిన విజయం మాత్రమే కాదని.. జట్టు విజయం అని తెలిపాడు. అదీ నిజమే కానీ ఒక కెప్టెన్‌గా, ఎత్తుగడలకు దక్కిన విజయంగా మనం చూడాలి. డబ్ల్యుటిసి టైటిల్‌ను మన కోహ్లీగానీ, రోహిత్ శర్మ, ధోనీ సారథ్యంలో టీమిండియాకు దక్కి ఉంటే గౌరవం మరోలా ఉండేది. తమ కలల కప్ కొట్టారంటూ యావత్ ప్రపంచం కోడై కూసేది. మొన్నటికి మొన్న ఐపిఎల్ ట్రోఫీ నెగ్గిన ఆర్‌సిబి గెలుపుకు కనులారా వీక్షించడానికి లక్షలాదిమంది విచ్చేశారు. 2023–25 డబ్ల్యుటిసి సర్కిల్‌కు దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బవుమా తొలిసారి ఎంపికయ్యాడు. అతని సారథ్యంలో సఫారీ జట్టు ఆడిందే పది టెస్టులు. అందులో 9 గెలుపు, ఒకటి డ్రా. అందుకే 'బవుమా ఈజ్ గ్రేట్'

**సంబరాల్లోనూ వివక్షే**

%డబ్ల్యుటిసి టైటిల్‌ను గెలిచిన అనంతరం బవుమా గ్రౌండ్‌లోకి పరుగెత్తుకు రాలేదు. ఎగరలేదు, అరవలేదు. లార్డ్స్ స్టేడియం బాల్కనీలో కదలకుండా అలాగే నిలుచుండి పోయి, తలను చేతుల్లో దాచుకుని, కాసేపు అలా ఉండిపోయాడు. అవ్యక్తమైన అనుభూతి, ఆ క్షణం తనలో తాను లీనమైపోయి జస్ట్, ఈ ఒక్క గెలుపు గురించి కాదు. ఏళ్ల తరబడీ తన త్యాగాలు, ఒత్తిడి, వివక్ష, అడ్డంకులు. తన దేశ జట్టు దీర్ఘకాల, బాధాకరమైన నిరీక్షణ ఫలించింది. అన్నీ ఈ క్షణంతో తుడిచిపెట్టుకుపోయాయి అని తనలో తానే అనుకున్నాడు. డబ్ల్యుటిసి టైటిల్ నెగ్గిన అనంతరం బవుమా.. తాను అనుభవించిన భావోద్వేగాలను గురించి వివరించాడు. కొన్నేళ్లుగా తాను ఎదుర్కొన్న కష్టాలను ప్రధాన టోర్నమెంట్‌లలో దక్షిణాఫ్రికా జట్టుకు తగిలిన ఎదురుదెబ్బలు, కెప్టెన్‌గా తాను ఎదుర్కొన్న విమర్శలు, ట్రోలింగ్స్‌ను గుర్తు చేసుకున్నాడు. అయినా దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయలేదని, ఈ గెలుపు క్షణంలో తాను ఒక్కసారి మానసికంగా తన ప్రయాణాన్ని తిరిగి చూసుకున్నానని పేర్కొన్నాడు. చాలా పరిపక్వతతో, చాలా వినమ్రతతో అణకువతో "ఈ గర్వం నాది మాత్రమే కాదు.. ఇది దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది.. మా భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుంది" అని వెల్లడించాడు.

# మహిళలు మామోగ్రామ్ చేయించుకోవాలి

**-చెన్నూరు వైద్యాధికారి డాక్టర్ ఎం.జ్యోతి**
**-స్విమ్స్ ఆధ్వర్యంలో కొండగుంట, వెందోడు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**




**తిరుపతి– సూర్య వాస్తవం, జూన్ 16:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో జరుగుతున్న పింక్ బస్ క్యాంపుల్లో 35 ఏళ్ల దాటిన మహిళలందరూ మామోగ్రామ్ చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఎం.జ్యోతి కోరారు. సోమవారం చెన్నూరు పీహెచ్సీ పరిధిలోని కొండగుంట, వెందోడు గ్రామాల్లో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్లు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు...**
- జూన్ 17న మేకనూరు, విందూరు.
- జూన్ 19న మిట్ట ఆత్మకూరు.



స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారులు డాక్టర్ సల్మా, డాక్టర్ ఎ.లీలాకృష్ణ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్యభాను, స్థానిక నాయకులు సిహెచ్. రవికుమార్ రెడ్డి, బి.భాస్కర్, సూపర్వైజర్ మస్తానయ్య, సిహెచ్ వోలు మంజుల, విష్ణువర్ధన్, ఏఎన్ఎం డి.రత్నకుమారి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో
# ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి – సూర్య వాస్తవం, జూన్ 16:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నేరుగా పిర్యాదు దారుల కూర్చున్న ప్రదేశం వద్దకు వెళ్ళి స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదు దారులు వారి వారి సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురావడంతో సంబంధించిన అధికారులతో మాట్లాడటం జరిగినది.వేంటనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

ఫిర్యాదు దారుల వద్దకే ఎస్పీ వచ్చి ఫిర్యాదులు స్వీకరించడం తో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే విల్ చైర్ లో ఉన్న ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వికలాంగురాలు వద్దకు స్వయంగా వెళ్ళి సమస్య తెలుసుకున్నారు.కొంతమంది సోషల్ మీడియా లో దేశభక్తుల ఫోటో మాఫింగ్ చేసి అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని ఎస్పీ కి ఫిర్యాదు చేసింది.ఇంత దూరం రావాల్సిన అవసరం లేదని సోషల్ మీడియా వాట్సాప్‌కు ఫిర్యాదు చేస్తే... :8099999977 వేంటనే స్పందించి అలాంటి వారి పై చట్టపరమైన యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. వికలాంగురాలు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి మరోసారి ఇలాంటి ఘటనలు జరగకూడా అలాంటి వారి పైన చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వికలాంగురాలు వద్దకే వచ్చి సమస్యను తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం తో వికలాంగురాలు సంతోషం వ్యక్తం చేశారు.ఆ ఫిర్యాదులను మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.తెలిపారు.ఆయా పోలీస్ స్టేషన్ లో అధికారులు స్పందించని పక్షంలో... అలాంటి సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు.వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశించారు





.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కే రవి మనోహరాచారి శాంతిభద్రతలు , నాగభూషణరావు అదనపు ఎస్పీ క్రైమ్స్, సిఐలు సాధిక్ ఆలీ ఎస్బి, రాములు, శేషాద్రి , ఇమ్రాన్ బాషా, జయచంద్ర వెంకటరమణ, శ్రీ. తిమ్మయ్య రవీంద్ర నాగార్జున రెడ్డి, మురళి కృష్ణ, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# భారతదేశ వైమానిక దళం చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనవి

**-భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో వైమానిక దళం కీలక పాత్ర పోషించింది**
**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





**రాయచోటి–జూన్16, సూర్య వాస్తవం:** భారతదేశ వైమానిక దళం చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనదని, భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో వైమానిక దళం కీలక పాత్ర పోషించిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు.భారతదేశ వైమానిక దళానికి చెందిన కార్పోరల్ సందీప్ మరియు కార్పోరల్ సురేందర్ సింగ్ లు సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని పి జి ఆర్ ఎస్ హాల్లో గౌరవప్రదంగా కలిసి వివిధ విషయాలుచర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ వైమానిక దళం భారత సాయుధ దళాలకు చేస్తున్న సేవలు మరియు భారతదేశ సమగ్రతను కాపాడడానికి చేస్తున్న సేవలను కొనియాడారు. భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో వైమానిక దళం కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా వైమానిక దళం నుంచి వచ్చిన ప్రతినిధులు జిల్లాలో అగ్ని వీర్ వాయు కార్యక్రమంపైనిర్వహించబోయే అవగాహన కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి ఉద్దేశించి మాట్లాడుతూ యువత పెద్ద సంఖ్యలో అగ్ని వీర్ కార్యక్రమంలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. సోమవారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేటలోని ఇంజనీరింగ్ కళాశాల తోపాటు మరో కళాశాలలో అగ్ని వీర్ వాయు కార్యక్రమం పై భారతదేశ వైమానిక దళం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వైమానిక దళానికి చెందిన కార్పోరల్ సందీప్, కార్పోరల్ సురేందర్ సింగ్ లు ఇంజనీరింగ్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అగ్ని వీర్ వాయు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత భారతదేశ సాయుధ దళాలలో పెద్ద ఎత్తున పాల్గొని భారతదేశానికి సేవలు అందించాలని కోరారు. ఈ మధ్యకాలంలో జరిగిన భారత్ పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా యువత కీలక పాత్ర పోషించారని అదేవిధంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సాయుధ దళాలలో చేరి భారతదేశానికి సేవలందించి చరిత్రలో నిలిచిపోవాలని కోరారు. అనంతరం అగ్ని వీరి కార్యక్రమం లో చేరే యువతకు ఉండే అవకాశాలపై అవగాహన కల్పించి యువత పెద్ద సంఖ్యలో అగ్నివీర్ కార్యక్రమంలో చేరాలని పిలుపునిచ్చారు..

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు ....**
**- అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 16:** ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను మరింత విస్తృతం చేస్తున్నారు అంతపురం జిల్లా పోలీసులు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సోమవారం నాడు పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో ఆయా పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు... రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.



# జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌కి 97 వినతులు

**- ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి**
**-జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 16:** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సోమవారం నాడు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 97 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో లిజూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని... వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలి

**- గ్రామస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 16 :** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్యాణ మండపంలో సోమవారం పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు, వార్డు సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) అర్జీల పరిష్కారంపై గ్రామస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ప్రతిరోజు ఒక సచివాలయాన్ని యాదృచ్ఛికంగా డీఎల్డీవో తనిఖీ చేయాలని, 10 గంటలకు ఎంత మంది అధికారులు వచ్చారు అనేది చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూమిని ఇతరులను కబ్జా చేశారు, మిగులు భూమి సమస్య వస్తే ఎలా పరిష్కరిస్తారు అనే పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు, వార్డు సెక్రటరీలతో అడిగి తెలుసుకున్నారు. సరిగా సమాధానం ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను ఆదేశించారు. మండలంలో నెలకొన్న నీటి, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎన్ శ్రీనివాసులు, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎల్డిఓ విజయలక్ష్మి, జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర రాజు, పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు, వార్డు సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు





**పెళ్లకూరు, తిరుపతి జిల్లా -సూర్య వాస్తవం, జూన్ 16 :** పెళ్లకూరు మండలంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం పెళ్లకూరు సబ్ డివిజన్ నూతన వ్యవసాయ సంచాలకుడు ఎం. నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించబడింది, వ్యవసాయ అధికారి సిహెచ్. విజయభారతి సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్ల వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా వరి పంటలో ప్రస్తుతానికీ విస్తరిస్తున్న “నల్లి” తెగుళ్ల ను ఎలా నియంత్రించాలి? ఏ మందులు పిచికారీ చేయాలి? అనే అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. అంతేగాక, అధిక దిగుబడులు పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి పెట్టారు. మూడవ దశలో వరి పంటకు కచ్చితంగా 20 కేజీల పొటాషియం ఎరువులు కలపాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వి.ఏ.ఏలు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మేరీ వృద్ధాశ్రమంలో ఘనంగా వరల్డ్ ఎల్డర్స్ దినోత్సవం



**నాయుడుపేట-సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాధ వృద్ధాశ్రమంలో సోమవారం వరల్డ్ ఎల్డర్స్ దినోత్సవం ను నాయుడుపేట మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట జూనియర్ సివి జడ్జి మీనాక్షి సుందర మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ కు ఎలా రక్షణ కల్పించాలో వివరించారు. వృద్ధులు తమ సమస్యలను మండల న్యాయ విజ్ఞాన సదస్సులో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు న్యాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్య, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చిట్టేటి నారాయణ,సీనియర్ న్యాయవాది చదలవాడ కుమార్ నాయుడుపేట బార్ అసోసియేషన్ ట్రెజరీ పరుశురాం, న్యాయవాదులు సునీల్,నిరంజన్ పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న లలిత...

## - పోగొట్టుకున్న బంగారం బాధితుడికి అప్పగింత



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 16:** పోగొట్టుకున్న 5 తులాల బంగారు ఆభరణాలను ఏం.లలిత తిరిగి బాధితుడికి అప్పగించి ఆమె నిజాయితీ చాటుకుంది. ఈ ఘటన సోమవారం నాడు రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అసలు వివరాల్లోకి వెళితే.... అనంతపురం పట్టణంలోని స్థానిక మూడవ రోడ్డు లో చల్లా అనుదీప్ తన కుమారుడి అక్షరభ్యాసం కొరకు కృష్ణ మఠం కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఐదు తులాల బంగారం ఉన్న తన బ్యాగును పోగొట్టుకున్నాడు. అదే సమయంలో నల్లప్ప రెడ్డి కాలనీకి చెందిన లలిత కు సదరు బ్యాగ్ దొరికింది. బంగారం ఉన్న బ్యాగును గమనించిన లలిత నిజాయితీతో అనంతపురం రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ కు అప్పచెప్పింది.. వెంటనే బ్యాగ్ పోగొట్టుకున్న చల్లా అనుదీప్ ను పిలిపించి లలిత చేతనే బాధితుడికి బంగారం అప్పగించారు. తాము పోగొట్టుకున్న బంగారం కలిగి ఉన్న బ్యాగును ఎంతో నిజాయితీ తో బాధ్యతగా తిరిగి తమకు అప్పగించిన లలిత కి చల్లా అనుదీప్ కుటుంభ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. లలిత నిజాయితీ కి పోలీసులు అభినందించారు

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

# ఆచూకీ తెలిస్తే తెలపండి..

## - రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 16:** అనంతపురం పట్టణంలోని స్థానిక సెవెన్ హిల్స్ కాలనీకి చెందిన దాదా ఖలేందర్ షేక్ మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి అదృశ్యమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.... అనంతపురం పట్టణంలోనీ సెవెన్ హిల్స్ కాలనీ , ఎస్ ఎల్ వి అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ - 03 చెందిన షేక్ దాదా కలందర్ (60) మతిస్థిమితం సరిగ్గా లేదు. గత సంవత్సరం 27/12/2024 వ తేదీన ఇంటి నుండి వెళ్లిపోయాడు. అప్పటినుండి అనంతపురం పట్టణంలోనే సంచరిస్తున్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని. వ్యక్తి సమాచారం తెలిసిన వారు ఈ 9440796806 ఫోన్ నెంబర్ లకు తెలియజేయాలనీ రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ తెలిపారు

# తల్లికి వందనంతో ప్రతి ఇంటా సంతోషం

- మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
-33మందికి 45.50లక్షల రూపాయల వరకు సాయం
-ఒక్క ఏడాదిలో 130మందికి రూ.1.70కోట్ల సీఎంఆర్ఎఫ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 16:** తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి కోటి 70 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించామని తెలిపారు. గత ఐదేళ్లలో ఎప్పుడు ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించలేదన్నారు. కనీసం 50 లక్షలు అందించిన దాఖలాలు కూడా లేవన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున సాయమందుతోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. ఇంత డబ్బు వస్తుందని ఊహించలేదని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు.

గతంలో అమ్మఒడి పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బు ఇస్తామని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శలు చేశారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామని చెప్పారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మరో పదేళ్ల పాటు అధికారంలో టిడిపినే ఉంటుందని ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోధీ వికసిత్ భారత్ సంకల్ప సభ





**గుత్తి-సూర్య వాస్తవం,జూన్ 16 :** గుత్తి పట్టణంలోని సాయిబాబా మందిరంలో గుత్తి పట్టణ అద్య క్షుడు బీసీ వెంకప్ప గుత్తి మండల అధ్యకుడు పాలమూరి చంద్రశేఖ ర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జ రిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోధీ 11 సంవ త్సరంలో అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధి ది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు కనుంపల్లి చిరంజివి రెడ్డి విశి ష్ట అతిధి గుంతకల్లు మాజి శాస న సభ్యులు కే మధుసూదన్ గుప్త నియోజకవర్గ ఇన్చార్జ్ డిబి రంగ రాజు మాట్లాడుతూ నరేంద్ర మో దీ రైతులకు ప్రతి సంవత్సరము 6000 రూపాయలు లబ్ధి ఉచిత బియ్యం. ఆవాస్ యోజన జనద నఅకౌంట్. ఆయు ష్మాన్ భారత్ వంటి పథకాలు ప్రజలు సద్వి ని యంచేసుకోవాలని తెలియజేశా రు చేతివృత్తుల వారికి వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి కి వినియోగిం చుకోవాలని తెలి యజేశాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు టీ తి మ్మారెడ్డి మాజి జిల్లా ఉపాధ్యక్షుడు బావిగడ్డ ఓ బులయ్య మాజీ జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కుంటుమల్ల మనోహర్ మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య దర్శి వీరోజిరావు సీనియర్ నాయ కులు ఓబులేష్ బిజెపి గుంతకల్ అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజి రా యల్ మాజీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాలమూరు బాబ య్యా రాయల్ మాజీ మండల అ ధ్యక్షుడు బలక నారాయణరెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు మూలిం టి బాలకృష్ణ మహిళా నాయకు రాలు కవిత శర్మ ప్రేమ్ కుమార్ సురేష్ శీనా పట్టణ ప్రధాన కార్య దర్శి నూరుల్ హసన్ భాష మండ ల ప్రధాన కార్యదర్శి ఆముదాల రాముడు రాయల్ బిజెపి నాయ కులు నంది శివుడు పాలమూరు సూర్యప్రకాష్ మాజీ సైనికులు పా ల్గొన్నారు , బిజెపి కార్యక ర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట-సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం అభివృద్ధి గాలికి వదిలి , కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు అని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీ ప్రజలను వెన్నుపోటు పొడిచి ఏడాది పూర్తయింది అన్నారు. ఓటమి ప్రభుత్వ ఏడాదిపాలన వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన వెన్నుపోటు పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి జగన్ అంటే నమ్మకం అనే భరోసా కలిగించారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్ పంపిణీ తప్ప ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేని చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల తమ పాలనలో రాజకీయాలకు అతీతంగా అవినీతికి చోటు లేకుండా వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 2.81 కోట్ల రూపాయలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారని తెలియజేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుంది అన్నారు.

రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన బంగారు భవిష్యత్తును గుర్తు చేసుకుంటున్నారని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి, పెళ్లకూరు ఎంపీపీ శేఖర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,వైసీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా భవాని శంకర్ రెడ్డి,సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.షబ్బీర్,వైసీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ,మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,పాలేటి నాగార్జున, దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,కావేరి పాకం అశోక్ కుమార్,సరిత,కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,వైసీపీ నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పాదర్తి హరినాధ రెడ్డి,గంధవల్లి సిద్దయ్య,షేక్ రహంతుల్లా,పేర్నాటి రాహుల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తుగ్గలి మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా ఎం. సుదర్శన్



**పతికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 16:** తుగ్గలి మండల డిప్యూటీ తహసిల్దార్ గా ఎం .సుదర్శన్ సోమ వారం నాడు బాధ్యతలు స్వీకరించారు. తుగ్గలి డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న నాగరాజు ను కోడుమూరుకు బదిలీ పై వెళ్లారు. దీంతో పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న ఎం. సుదర్శన్ ను తుగ్గలికు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ,అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది



**సిద్దవటం -జూన్ 16 (సూర్యవాస్తవం):** సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి, ఎస్. రాజంపేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బుధవారం మండలంలోని జ్యోతి, పొన్నవోలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొంటారన్నారు. కావున రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందించే ప్రయోజనాలు, సాంకేతిక పరిజ్ఞానం పొందాలని ఆయన కోరారు.

## స్ప్రేయింగ్ మిషన్ మెటీరియల్స్‌ను వర్కర్లకు అందజేసిన మున్సిపల్ కమిషనర్





**గుత్తి-సూర్య వాస్తవం,జూన్ 16:** గుత్తి పట్టణంలో సీజనల్ వ్యా ధుల ప్రభావాన్ని అరికట్టుటకు గాను మున్సి పల్ పరిధిలో దోమల నివారణ,మురికి కాలువల లో లార్వా నియంత్రణ కొ రకు కొత్త స్ప్రేయింగ్ మిషన్లు, మెరిటీరి యల్‌ను వర్కర్లకు అందజేసి వార్డుల లో కాలువలు, చెత్తకు ప్పలు,వ్యర్థాలు అధికంగా నిలువ వుండే చోట స్ప్రేయింగ్ చేయించుటకు చర్య లు చేపట్టడం జరుగుచున్నదని మున్సి పల్ కమీషనర్ బి.జబ్బా ర్‌మియా తెలియజేశారు.అనంతరం మున్సిపాల్టీ అధికారులు సచివాలయ సిబ్బంది వర్కర్ల ద్వారా వార్డులలో స్ప్రేయింగ్ చేసే పనులు ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పె క్టర్ మహబూబ్ భాషా శానిటేషన్ సెక్రెటరీలు పాల్గొన్నా రు.

## మునిసిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు




**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం) జూన్ 16 :** హిందూపురం పట్టణంలో అన్ని మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బదిలీలు,పదోన్నతలు అయినందున చైర్ పర్సన్ ఛాంబర్ లో మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ని కలిశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను విలువను, విద్యార్థుల జీవితాలపై దాని ప్రభావం ఉంటుందని విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలు, మంచి నడవడికలను పెంపొందించే ఒక ప్రక్రియ అని ఉపాధ్యాయులకు తెలియజేసి విద్యార్థుల భవిష్యత్తు సమాజానికి విద్య ఎంత అవసరమో వివరించాలి అని పేర్కొన్నారు అన్ని ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తామని ప్రభుత్వం పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 16:** అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సోమవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ అనుబంధ సంఘం సి ఐ టి యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని కష్టానికి ముందు ఫలితానికి వెనుక అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు గౌరవ అధ్యక్షులు దస్తగిరి, అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం అంగన్వాడీలకు న్యాయం చేకూరుస్తామని ప్రభుత్వాలు అధికారం చేపట్టిన వెంటనే వారిని విస్మరిస్తున్నారని 2014 కంటే ముందు ఉన్న చంద్రబాబు నాయుడు అంగన్వాడి వర్కర్ మరియు హెల్పర్లకు వేతనాలు పెంచుతామని అధికారం చేపట్టిన వెంటనే వాటిని బుట్ట దాఖలు చేశారన్నారు. అనంతరం వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ పథకాలు అందించకపోవడంతో ఎన్నికల్లో భాగంగా నేటి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఎన్నికల్లో భాగంగా తెలియజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సూపర్ సెక్స్ పథకాలు ఏ ఒక్కటి అంగనవాడి ఆయాలకు కానీ టీచర్లకు కానీ వర్తించడం లేదని గత ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి




విధానాలనే నేటి కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను అంగన్వాడిలకు వర్తింపజేసి ప్రభుత్వ పథకాలను వారికి అందించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం ఉచిత సిలిండర్ ఇలాంటి పథకాలు ఏ ఒక్కటి అంగన్వాడీలకు వర్తించకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంగన్వాడీలను విస్మరించిన ఏ ప్రభుత్వం నిలవలేదని నేటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని వర్తింపజేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాశి, ప్రజానాట్యమండలి నాయకులు రమేష్, సిపిఎం పార్టీ నాయకులు మేఘనాథ్, అంగన్వాడి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం ..

- చంద్రబాబు ఏడాది పాలనలో మోసాలు, అరాచకాలు
- తల్లికి వందనం అందరికీ ఇస్తాం అని చెప్పి కోతలు విధించారు
- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 16:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు ఏదీ' అని ప్రశ్నిస్తే నాలుక మడత పెడతామన్న సీఎం చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. వెల్దుర్తి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలన అంతా మోసాలు, అరాచకాలే కనిపిస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నిద్ర లేకుండా చేస్తామన్నారు.తల్లికి వందనమని అందరికి ఇస్తామని



చెప్పి కోతలు విధించారన్నారు.జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం అంటూ చంద్రబాబు ఏడాది పాలనలో అరాచకాలు, మోసాలను వివరిస్తూ ప్రచురించిన బుక్ లెట్ ను పార్టీ కార్యాలయంలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బుక్ లెట్ ని ఆవిష్కరించారు . తల్లికి వందనంపై వివరిస్తూ రాష్ట్రంలో 87 లక్షల మంది తల్లులు ఉంటే 54 లక్షల మందికి మాత్రమే ఈ పథకం ఇచ్చారని, రాష్ట్రంలో 30 లక్షల తల్లులను వంచన చేశారన్నారు. తల్లికి వందనం ఇచ్చే సమయంలో చంద్రబాబు మాట్లాడుతూ... ఇక అన్ని హామీలు నేరవేర్చామని, ఎవరైనా ప్రశ్నిస్తే వారి నాలుక మడత పెడతామని ప్రజలను బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మీడియా ప్రతినిధులపై అనవసరమైన కేసులు పెడుతూ వేధిస్తున్నారన్నారు.

సూపర్ సిక్స్ లో నిరుద్యోగ భృతి ఎక్కడ అని, మహిళలకు ఉచిత బస్సు ఎక్కడ అని, నెల నెల మహిళలకు ఇస్తామన్నా 1500 రూపాయలు ఎక్కడ అని, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు పెన్షన్ ఎక్కడ అని నిలదీశారు. మొత్తంగా 147 హామీలు ఇచ్చి ఒకటి రెండు హామీలు నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి సమాధానం చెబుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు తమ పార్టీ పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ సమావేశం లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు..

## అమ్మకు వందనం పథకంపై వైసీపీ విషప్రచారం తగదు

- తెలుగు యువత జిల్లా కార్యనిర్వక కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి

**చెన్నూరు- సూర్య వాస్తవం,జూన్ 16:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాట ఇస్తే ఎంతకైనా శ్రమించి ఆ మాటను నిలబెట్టుకుంటారని ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన జీవితాన్ని త్యాగం చేశారని తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆవుల పవన్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం లు అన్నారు. ఈ మేరకు వారు సోమవారం చెన్నూరు లో విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతల్లికి వందనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి విష ప్రచారాన్ని తీవ్రంగా ప ఖండించారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకం ద్వారా కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అలా చేయడం వల్ల ఆ కుటుంబంలో ఉన్న ఇద్దరు ముగ్గురు పిల్లలు చదువుకోలేక అనేక అవస్థలు పడే వారని తెలిపారు. అలాంటి తరుణంలో నారా లోకేష్ తన పాదయాత్రలో ఇలాంటి విషయాలు ఎన్నో తెలుసుకొని తాము



అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మంచి విద్యార్థులకు 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఎన్నికలకు ముందు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.

ఎన్ని ఇబ్బందులు తలెత్తిన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగ లేకపోయినా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ధ్యేయంతో నేడు పాఠశాలలు తెరచి తెరవగానే తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్క విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే సరికొత్త అధ్యాయమని చెప్పవచ్చు నని వారు అన్నారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇవ్వడం జరిగిందో వాటన్నిటిని కూడా నెరవేర్చడం జరిగిందని తెలిపారు. ఇక రాష్ట్రంలో వైయస్సార్సీపీకి మనుగడ ఉండదని తెలిసి తల్లికి వందనంపై అనేక అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం కార్యకర్తల కంటే ముందే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరిందని ఇలాంటి తరుణంలో వాళ్ళ పార్టీ ఉనికి పూర్తిగా దెబ్బతినిందని ఆవేదనలో వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదన్నారు. ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో ఒకరికే అమ్మ ఒడి ఇచ్చారన్నారు కానీ ఇప్పుడు కుటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం అందిందని ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మరొకసారి రుజువైందని వారు తెలియజేశారు.

చేసే పనులు కొంచెం ఆలస్యం కావచ్చునేమో కానీ హామీలు పూర్తి చేయడం పక్కా అని వారు తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందన పథకం కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని ప్రతి తల్లి కళ్ళల్లో ఆనందాన్ని గ్రహించామని వారు తెలియజేశార. అంతే కాకుండా కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి . నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా చెన్నూరు మండలానికి కోట్ల నిధులు మంజూరు చేయించి వివిధ అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వారు తెలియజేశారు.

## అంగన్వాడీల్లోనే ఆటపాటల విద్య

- అనంతపురం అర్బన్ సీడీపీఓ అనూరాధ

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 16:** మూడేళ్ల నిండిన చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడీల్లో లభిస్తుందని ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ సీడీపీఓ అనూరాధ అన్నారు. అనంతపురం పాతూరులోని బర్మప్పవీధి అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ అనూరాధ హాజరయ్యారు. మూడేళ్ల వయస్సు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి, వారి వికాసానికి తల్లిదండ్రులు దోహదపడాలని కోరారు.

ఎటువంటి ఒత్తిడి లేని విద్య అంగన్వాడీల్లోనే సాధ్యమని కూడా తెలిపారు. అనంతరం సరస్వతీ పూజ నిర్వహించి పిల్లలతో అక్షరాలు దిద్దించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవల గురించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో పీపీ - 1, పీపీ - 2 బుక్కుల గురించి



వివరించారు. అనుబంధ పోషకాహారం గురించి కూడా అర్థమయ్యేలా చెప్పారు. అంగన్వాడీ వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )